సాక్షి 24|7
చిత్తూరు
మంగళవారం 29-8-2017

పర్యావరణానికి విఘ్నాలు



తిరుపతిలోని వినాయకసాగర్ చూశారా.. నిమజ్జనం చేసిన వినాయక విగ్రహాలు నీటిలో ఎలా తేలియాడుతున్నాయో.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పీఓపీ) విగ్రహాలు నీటిలో త్వరగా కరగవు. కాలుష్యం వెదజల్లడంతోపాటు నీటిలోని ప్రాణవాయువును తగ్గించి జలచరాలకు హాని కలిగిస్తాయి. పర్యావరణ హితేషులు ఈ విషయాన్ని ఎంతగా చెబుతున్నా పీఓపీ విగ్రహాలను ఏర్పాటు చేస్తూనే ఉన్నారు. ఏటా ఇదిగో ఇలా చెరువులకు చేటు చేస్తూనే ఉన్నారు. అయితే ఇళ్లలో మాత్రం మట్టివిగ్రహాలను ప్రతిష్ఠించి చైతన్యం చాటుకున్నారు. *-ఫొటో: కె.మాధవరెడ్డి*

ప్రియవాహనంపై పార్వతీపుత్రుడు



కాణిపాకంలో సోమవారం రాత్రి తన ప్రియ వాహనం మూషికం మీద గణనాథుడు ఊరేగుతూ దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారు భక్తులను ఆనంద పారవశ్యంలో ముంచెత్తారు. మేళతాళ మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగిన పార్వతీ తనయుడ్ని భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకొని పునీతులయ్యారు.

16 లో

గూడు కరువాయె..

- అంగన్‌వాడీ సెంటర్లకు స్థలాల కొరత
- పట్టణాల్లో స్థలం దొరకడం గగనమే
- ఉన్న జాగాలు ఆక్రమణల గుప్పెట
- గూడు లేక చిన్నారులతో అవస్థలు
- 4 నెలల్లో సొంత భవనాలెలా..




అయ్యవారికండ్రిగ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

సాక్షి ప్రతినిధి, తిరుపతి: అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత గూడు సమస్యగా తయారైంది. జిల్లా వ్యాప్తంగా 4768 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో 1473 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగతావన్నీ అద్దె భవనాల్లోనూ, గ్రామ కమ్యూనిటీ సెంటర్లలోనూ కొనసాగుతున్నాయి. సొంత భవనాలు ఉండటం వల్ల తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి కనీస సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్న యోచనతో ప్రభుత్వం అన్ని కేంద్రాలకూ ప్రభుత్వ పక్కా భవనాలు ఉండాలని స్పష్టం చేసింది. ఇందుకోసం నరేగా, ఎస్డీపీ నిధులను కేటాయించింది. జిల్లాలో

మిగతా 2వ పేజీలో ▶

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల స్వరూపం



అంగన్‌వాడీ కేంద్రాల పక్కా భవనాలకు స్థలాలు దొరకడం లేదు. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. జిల్లాలోని పలు పట్టణాల్లో నిర్మించే 249 కేంద్రాలకు స్థలాల సమస్య వెంటాడుతోంది. నిధులున్నప్పటికీ అనువైన స్థలాలు దొరక్క ఐసీడీఎస్ అధికారులు ఆందోళన చెందుతున్నారు. సొంత భవనాల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన గడువు దగ్గర పడుతున్నా కొన్ని చోట్ల కేంద్రాలకు స్థలాలు లభ్యం కాకపోవడం వీరి కలవరపాటుకు కారణంగా కనిపిస్తోంది. కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలిచ్చినా, ప్రభుత్వ స్థలాలను గుర్తించి స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించే విషయంలో రెవెన్యూ అధికారులు శ్రద్ధ చూపడం లేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

నవ రత్నాలతోనే

ప్రజాసంక్షేమం

- సెప్టెంబర్ 11నుంచి గడప గడపకూ నవరత్నాలు
- జగన్ గెలుపు కోసం సైనికుల్లా శ్రమిద్దాం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్లీనరీలో ప్రవేశపెట్టిన ‘నవరత్నాల’తో రాష్ట్రానికి మహర్దశ రానుందని, దాంతో ప్రజలంతా సంక్షేమంగా ఉంటారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి అన్నారు. తిరుమల బైపాస్‌రోడ్డులోని ఓ ప్రైవేటు హాల్లో సోమవారం

మిగతా 2వ పేజీలో ▶



పార్టీ బూత్ కమిటీ సభ్యులనుద్దేశించి మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి

నవజీవన్‌కు రూ.10లక్షల వైద్య పరికరం వితరణ



కంటి శస్త్ర చికిత్సలో వాడే సర్జికల్ మైక్రో స్కోప్ పరికరాన్ని అందజేస్తున్న ఎస్‌బీఐ సీజీఎం మణిపల్వేషన్

తిరుచానూరు: తిరుచానూరులోని నవజీవన్ కంటి వైద్య ఆస్పత్రికి శస్త్ర చికిత్సకు వాడే రూ.10లక్షల విలువైన అత్యాధునిక సర్జికల్ మైక్రో స్కోప్ పరికరాన్ని సోమవారం తిరుపతిలోని ఎస్‌బీఐ జోనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో అందజేశారు. ముఖ్య అతిథులుగా ఆ బ్యాంకు సీజీఎం మణిపల్వేషన్, జీఎం ఆర్‌వీ దేశ్‌పాండే హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పేదలకు నవజీవన్ కంటి ఆస్పత్రి ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలే కాకుండా శస్త్రచికిత్సలు అందించి కంటి చూపును ప్రసాదించడం సంతోషదాయకమన్నారు. వారు చేపడుతున్న ప్రజాహిత సంక్షేమ కార్యక్రమానికి తమవంతుగా సహకారం అందించడం గర్వకారణమన్నారు. రూ.5లక్షల విలువైన కంటి వైద్య పరికరం, వ్యానును అందజేశామని, ప్రస్తుతం రూ.10లక్షల విలువైన కంటి శస్త్ర చికిత్సకు వాడే అత్యాధునిక సర్జికల్ మైక్రో స్కోప్‌ను అందజేసినట్లు తెలిపారు. ఎస్‌బీఐ డీజీఎం ఎస్‌ఎన్.కులకర్ణి, ఏజీఎం పీఎంఎం.పాత్రో, నవజీవన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కే శ్రీధర్ ఆచార్య, వ్యవస్థాపక కార్యదర్శి కే శ్రీనివాసన్, నవజీవన్ కంటి ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఇందిర పాల్గొన్నారు.

ఆ నోట్లు రద్దు ఉత్తిదే

- రూ.50..100 నోట్లు రద్దయినట్లు వాట్సప్‌లో అవాస్తవ ప్రచారం
- పుకార్లని తోసిపుచ్చిన అధికారులు

తిరుపతి (అలిపిరి): రూ.50, 100 నోట్లు రద్దు అయినట్లు వాట్సాప్‌లో ఓ సమాచారం హల్‌చల్ చేస్తోంది. దీన్ని చూసి చాలామంది ఆందోళన చెందుతున్నారు. పత్రికా కార్యాలయాలకు ఫోన్లు చేస్తున్నారు. ఈ సమాచారం పూర్తిగా అవాస్తమని ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేసింది. ఇప్పటికీ ఈ మెసేజ్ వాట్సాప్‌లో విస్తృతమవుతూ గుబులు రేపుతోంది. రూ.10 కాయిన్, రూ.5 నోట్లు పుకార్లతో చెలామణి కాని జాబితాలో చేరిపోయాయి. ఆర్బీఐ, కేంద్రం రూ.50, 100 నోట్లను రద్దు చేయలేదని తిరుపతిలోని ఇండియన్ బ్యాంక్ డీజీఎం లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. వదంతుల ప్రచారంపై ఆయన స్పందిస్తూ వాట్సాప్‌లో వస్తున్న ఇలాంటి మెసేజ్‌లను విశ్వసించవద్దన్నారు. జిల్లాకు త్వరలో రూ.200 నోట్లు రానున్నాయన్నారు.

నవ రత్నాలతోనే ప్రజాసంక్షేమం

మొదటిపేజీ తరువాయి

పార్టీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్‌కమిటీ సభ్యులతో నియోజకవర్గ స్థాయి నవరత్నాల సభను నిర్వహించారు. కరుణాకరరెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. అధికారం కోసం చంద్రబాబు నోటికి వచ్చిన విధంగా వంద అబద్ధపు హామీలు ఇచ్చారన్నారు. వంద తప్పులు చేసిన శిశుపాలుడు తల వెయ్యి ముక్కలైనట్టుగా వంద అబద్ధాలు చెప్పి కోట్లమంది రాష్ట్ర ప్రజలను మోసగించిన చంద్రబాబు రాజకీయ భవిష్యత్తుకు చరమగీతం పలుకుదామని పిలుపునిచ్చారు. జగన్ మోహన్‌రెడ్డి రూపొందించిన వైఎస్సార్ రైతు భరోసా కింద ప్రతి రైతుకూ రూ.50వేలు, డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.15వేల కోట్లతో ఆసరాగా నిలుస్తామన్నారు. అర్హులందరికీ రూ.2వేలు పెన్షన్, అమ్మ ఒడి కింద సంవత్సరానికి పిల్లల చదువులకు రూ.10 వేలు, ప్రతి పేదవాడికి ఇళ్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు ఉచిత భోజనం, విద్యార్థులకు ఏటా రూ.20వేలు, జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి, మూడు దశల్లో మద్య నిషేధం వంటి పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికీ ఏప్రాంతంలో చూసినా వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన పథకాలే ఏదో ఒక రూపంలో ప్రజలకు చేరుతున్నాయన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి గెలుపునకు శ్రమిద్దాం...

రాష్ట్రంలో జగనన్న పాలన వస్తేనే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజలంతా సంక్షేమంగా ఉండగలరని కరుణాకరరెడ్డి తెలిపారు. 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్ రెడ్డి గెలుపు కోసం ఆయన ప్రవేశ పెట్టిన నవరత్నాలాంటి సంక్షేమ పథకాలను గడప గడపకూ తీసుకెళ్లిందుకు సైనికుల్లా శ్రమిద్దామని పిలుపునిచ్చారు. చంద్రబాబు చేసిన అరాచకాలను ప్రజలకు వివరిస్తూ జగనన్న అందించనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరిద్దామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేయాలన్నారు. సభ్యత్వాన్ని తీసుకున్న జగనన్న కుటుంబ సభ్యుల ఇంటికి 'వైఎస్సార్ గుర్తుగా..జగనన్నకు తోడుగా' అన్న నినాదంతో ఉన్న స్టిక్కర్‌ను అంటించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, రాష్ట్ర నాయకులు ఎస్‌కె.బాబు, బోయనపాటి మమత, కేతం జయచంద్రారెడ్డి, టి.రాజేంద్ర, నూరుల్లా, ఎస్‌కె.ఇమామ్, నాయకులు ఎంవీఎస్.మణి, బాలిశెట్టి కిషోర్, పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, కట్టా గోపీ యాదవ్, హనుమంత్‌నాయక్, బండ్ల లక్ష్మీపతి, చెలికం కుసుమ, చెరుకూరి పుష్పాచౌదరి, గీతాయాదవ్,లక్ష్మీరెడ్డి, రమణమ్మ, సరస్వతి(శైలజ), రాధామాధవి, శారద, ప్రమీల, పుణీత, సాయికుమారి తదితరులు పాల్గొన్నారు.



నవరత్నాల సభకు హాజరైన పార్టీ బూత్ కమిటీ సభ్యులు

గూడు కరువాయె..

మొదటిపేజీ తరువాయి

అవసరమైన అన్ని చోట్లా సొంత భవనాల నిర్మాణం కోసం కలెక్టర్ ప్రద్యుమ్న ప్రత్యేక అభివృద్ధి పథకం కింద రూ.25 కోట్లు కేటాయించి ప్రాధాన్యతా రంగంగా దీన్ని ప్రకటించారు. దీంతో రెండు నెలల కిందట అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలు మొదలయ్యాయి. ప్రస్తుతం 1,065 కేంద్రాలకు సొంత భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. ఒక్కొక్క భవనానికి రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకూ వినియోగిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం డిసెంబరు నెలాఖరు నాటికి జిల్లాలోని అన్ని కేంద్రాలకూ సొంత భవనాలు సిద్ధం కావాలి. అయితే స్థలాల సమస్య కారణంగా 249 చోట్ల నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు.

> **అంగన్‌వాడీ సెంటర్లకు పెద్దపీట**
>
> జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు చెందిన అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతా రంగంగా కలెక్టర్ గుర్తించారు. అందుకే ఎస్డీపీ నుంచి రూ.25 కోట్లు మంజూరు చేశారు. సొంత భవనాల నిర్మాణాలు పూర్తయితే ప్రభుత్వం ఆశించిన పంచరత్నాల సదుపాయాలన్నీ ఒనగూరతాయి. అన్ని కేంద్రాలకూ విద్యుత్, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నీచర్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.
>
> **-లక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐసీడీఎస్**

ఉన్న స్థలాలన్నీ ఆక్రమణల్లో...


జిల్లాలోని తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, శ్రీకాళహస్తి, నగరి, పుత్తూరు, పలమనేరు, పుంగనూరు, పీలేరు వంటి పట్టణ ప్రాంతాల్లో ఏదేని ప్రభుత్వ భవనం నిర్మించాలంటే ఖాళీగా ఉన్న సర్కారు జాగాలు దొరకని పరిస్థితి. ఈ పట్టణాలకు మధ్యలో, శివారు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలన్నీ ఇప్పటికే ఆక్రమణకు గురయ్యాయి. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు అనువైన స్థలాలు దొరికే పరిస్థితి లేకుండా పోయింది. చాలా చోట్ల పట్టణాల మధ్యలో ఉన్న దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ ఖాళీ స్థలాలన్నింటికీ రేట్లు పెరగడంతో ఐసీడీఎస్‌కు ఉచితంగా ఇచ్చేందుకు ఆయా శాఖలు ముందుకు రావడం లేదు. దీంతో అధికారులు గందరగోళంలో పడ్డారు.



మదనపల్లెలో జోరుగా ఆన్‌లైన్ మట్కా

- ఒడిశా కేంద్రంగా ఆన్‌లైన్ జూదం
- చేనేత కార్మికులు, కూలీలే లక్ష్యంగా ఎర
- 47 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఇంటి దొంగలనూ వదిలేది లేదన్న డీఎస్పీ




KAPILMATKA

WORLD'S BEST SATTAMATKA NUMBERS SITE WERE YOU NEVER GET ANY LOSS IN SATTA MATKA. WE ALWAYS PROVIDE U MATKA RESULTS SATTA MATKA GUESSING KALYAN MATKA TIPS MUMBAI MATKA NUMBER KALYAN MATKA NUMBER. THIS SITE IS FOR SATTA MATKA TIPS KAPIL MATKA MATKA CHARTS MATKA GAME MATKA RESULT SATTA MATKA LUCKY NUMBER. SO VISIT SATTAMATKA.COM DAILY AND BECOME SATTA KING IN THIS INDUSTRY.

MATKA GAME | MATKA.COM | SATTA MATKA PARIVAR | SATTA BATTA | BOSSMATKA | MP BOSS AND DPBOSS | SATTA MATKA TRICK |

నిందితులను అరెస్ట్ చూపుతున్న పోలీసులు, ఆన్‌లైన్‌లో కపిల్ సత్తా మట్కా వెబ్‌సైట్‌కు సంబంధించిన చిత్రం

మదనపల్లె రూరల్ : చేనేత కార్మికులు, దినసరి కూలీలే లక్ష్యంగా మదనపల్లె పట్టణంలో జోరుగా సాగుతున్న ఆన్‌లైన్ మట్కా గుట్టు రట్టయింది. ఆన్‌లైన్‌లో వేలాది రూపాయలు మట్కా ఆడుతూ జీవితాలను బుగ్గిచేసుకుంటున్న 47 మందిని సోమవారం అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ చిదేశ్వరి తెలిపారు. ఆమె సోమవారం స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లోని సీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నీరుగట్టువారిపల్లెకు చెందిన ఓ చేనేత కార్మికుడు ఇచ్చిన ఫిర్యాదుపై జరిపిన పోలీసుల విచారణలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఒడిశా కేంద్రంగా రిజిస్టర్ అయిన కపిల్ ఆన్‌లైన్ మట్కా వెబ్‌సైట్‌తో బ్యాంకు అకౌంటు అనుసంధానంతో యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌తో మట్కా ఆడుతున్నట్టు తెలిసిందన్నారు. దీనిపై విచారణ చేపట్టామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 21 నుంచి నిందితుల ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ వ్యవహారాలపై నిఘా పెట్టామన్నారు. ఈ నేపథ్యంలో దేశంలోని 14 రాష్ట్రాల్లో ఈ మట్కా ఆడుతున్నట్టు గుర్తిమన్నారు. మదనపల్లె పట్టణంలో 86 మంది ఈ ఆట ఆడుతున్నట్టు తేలిందన్నారు. రూ.1 నుంచి ఎంత అయినా డబ్బు కట్టి మట్కా ఆడితే రూపాయకు 90 రూపాయలు ఇస్తామని నమ్మిస్తూ మోసం చేస్తున్నారని వివరించారు. కొందరు స్మార్ట్ ఫోన్లలో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, కూలీల వద్ద డబ్బులు కట్టిస్తూ, లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో 47 మందిపై సెక్షన్ 420, ఏపీ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1)కింద కేసు నమోదుచేసి అరెస్ట్ చేశామన్నారు.

మట్కా ఆడే విధానం

గూగుల్‌లోకి వెళ్లి కపిల్ సత్తా మట్కా అని కొట్టగానే వెబ్‌సైట్ వివరాలతో కూడిన సైట్లు, గేమ్ ఆడే విధానంపై యూట్యూబ్‌కు సంబంధించిన వీడియో కనిపిస్తాయి. వీటిలో మొదట ఉన్న సత్తా మట్కానెట్.కపిల్.మట్కా.ఇన్.మొబి.కామ్‌పై ఎంటర్ చేయగానే కపిల్ మట్కా పేరుతో ఆటకు సంబంధించిన వివరాలు, వివిధ రకాల ఆటలు, వాటి టైమింగ్స్‌కు సంబంధించిన వివరాలు స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతాయి. అందులో ఇచ్చిన వివరాల ప్రకారం మన వివరాలు నమోదుచేసి, లాగిన్ అయ్యాక అందులో మనకు ఫోన్ నెంబర్ కనిపిస్తుంది. ఆ నెంబరుకు ఫోన్ చేసి మనం ఏ ఆట ఆడాలనుకుంటున్నామో తెలిపితే వారు దానికి సంబంధించి రూ.1,000లను తమ అకౌంట్ నంబరుకు వేయమంటారు. మనం అందులో డబ్బులు చెల్లించి ఆ రశీదును వాట్సప్ ద్వారా వారికి పంపితే నిర్వాహకులు మనకు పాయింట్లు కేటాయిస్తారు. వాటిని ఆధారంగా చేసుకుని సింగిల్ నంబర్, డబుల్ నంబర్ గేమ్‌లో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. మనం కట్టిన నెంబర్‌కు మట్కా తగిలితే మన అకౌంట్‌కు దానికి సంబంధించిన మొత్తానికి పాయింట్లు యాడ్ అవుతాయి. లేకుంటే మన పాయింట్లు తగ్గుతూ వస్తాయి. మనం గెలిచిన పాయింట్లకు సంబంధించిన డబ్బులు మనం రిజిస్టర్ చేసిన బ్యాంకు ఖాతాకు జమ అవుతాయి.

ఇంటి దొంగలను వదిలే ప్రసక్తిలేదు

మట్కా వ్యవహారంలో కొంతమంది పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు తెలిసిందని డీఎస్పీ తెలిపారు. ఈ కేసు విషయంలో ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తి లేదని చెప్పారు. విచారణలో పోలీసుల పాత్ర ఉందని తెలిసినా, ఎవరైనా సమాచారం అందించినా చర్యలు తీసుకుంటామన్నారు. గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1)కింద కేసులు నమోదైతే ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాల ఎంపికకు అనర్హులు అవుతారని చెప్పారు. మట్కా, ఆన్‌లైన్ పేకాట, ఇతర జూదాలు ఆడే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

తిరుపతి క్రైం: నగరంలోని పెద్దకాపులేఔట్‌లో ఉన్న లాడ్జిలో గుర్తు తెలియని వ్యక్తి హత్యకు గురైన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఈస్ట్ సబ్‌డివిజనల్ డీఎస్పీ మునిరామయ్య కథనం మేరకు.. శ్రీనివాసం ఎదురుగా ఉన్న పెద్దకాపువీధిలోని లాడ్జిలో ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ఓ గదిని అద్దెకు తీసుకున్నారు. ఆదివారం రాత్రి అందరూ పూటుగా మద్యం సేవించారు. భోజనాలు కూడా తెచ్చుకుని తిన్నారు. తర్వాత ఏమైందో కానీ ఒక వ్యక్తి రక్తపు మడుగులో మృతిచెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. నలుగురు మద్యం మత్తులో గొడవపడి ఇతన్ని హతమార్చినట్టు అనుమానిస్తున్నారు. వారి భాష, వ్యవహార శైలిని బట్టి తమిళనాడుకు చెందిన వారుగా అనుమానిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతిచెందిన వ్యక్తి వద్ద తెలుగులో ఉన్న ఆధార్ కార్డు దొరికిం ది. దాన్ని బయటపెట్టేందుకు పోలీసులు నిరాకరించారు. ఈ ఆధార్ కార్డు బయటపెడితే అసలు నిందితులు పారిపోయే అవకాశం ఉందని తెలి పారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీమ్‌ను పిలిపించి ఫింగర్ ప్రింట్‌లను సేకరించారు. డాగ్‌స్క్వాడ్ తనిఖీలు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

బావిలో పడి బాలుడి మృతి

కుప్పం రూరల్ : కుప్పం మండలం చెక్కునత్తం గ్రామంలో సోమవారం వ్యవసాయ బావిలో పడి బాలుడు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన సిద్ధప్ప కుమారుడు సంతూరు (17) కాలకృత్యాలు తీర్చుకునేందుకు వ్యవసాయ పొలాల్లోకి వెళ్లాడు. అనంతరం కె ఎల్ నారాయణ బావి వద్దకు వచ్చాడు. కాలుజారి బావిలో పడిపోయాడు. గమనించిన స్థానికులు పాతాళభైరవి సాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. దీనిపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరుచోట్ల ఇద్దరి ఆత్మహత్య

బంగారుపాళెం, పలమనేరులో ఆదివారంరాత్రి ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

బంగారుపాళెం : బంగారుపాళెంలో ఆదివారం రాత్రి ఓ వ్యక్తి ఆత్మహత్యకు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. తమిళనాడులోని సేలంకు చెందిన లేట్ వెంకటాచలం కుమారుడు శంకర్(40) ఐదేళ్లుగా బంగారుపాళెంలో నివాసముంటున్నాడు. శ్రీనిఫుడ్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి ఇంటికి వచ్చి నిద్రించాడు. సోమవారం ఫ్యాక్టరీ సిబ్బంది శంకర్ సెల్‌కు ఫోన్ చేసినా తీయలేదు. వారు శంకర్ గది వద్దకు వచ్చి తలుపు తట్టినా తీయలేదు. అనుమానంతో లోపల పరిశీలించగా ఉరివేసుకుని మృతి చెంది ఉండడాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని బంగారుపాళెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఆర్థిక కారణాలతో వెల్డర్..

పలమనేరు : ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సోమవారం వెల్డర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంసీఆర్ నగర్‌కు చెందిన జ్యోతి(40) వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం అతను ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారు. సోమవారం ఉదయం అతను పనిచేసే షెడ్డు ముందు ఉన్న ఇనుప రాడ్‌కు వేలాడుతూ శవమై కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం ఆస్పత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందులతో అతను ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు చెబుతున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

చీటింగ్ కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు

మదనపల్లె సిటీ : అధికారులను మోసం చేసి ఎస్సీ కులధ్రువీకరణ పత్రం పొందిన ఓ వ్యక్తికి రెండవ ఏడీఎం న్యాయమూర్తి జియావుద్దీన్ రెండేళ్ల జైలు శిక్ష, రూ.6 వేలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కథనం మేరకు.. మదనపల్లె పట్టణం ఎగువకురవంకకు చెందిన చక్రవర్తి 2010లో తహసీల్దార్, సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులను మోసం చేసి ఎస్సీ కులధ్రువీకరణ పత్రం పొందాడు. దీనిపై అధికారులు అప్పట్లో ఫిర్యాదు చేశారు. చక్రవర్తిపై 420, ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదైంది. కేసు పూర్వాపరాలు విచారించిన జడ్జి రెండేళ్ల జైలు శిక్ష, రూ.6 వేలు జరిమానా విధించారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లె సిటీ : కురబలకోట మండలంలో సోమవారం వివాహిత ఆత్మహత్యకు యత్నించింది. దొమ్మన్నబావికి చెందిన సుబ్బారెడ్డి భార్య అనిత(30) కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నా నయం కాలేదు. ఈ క్రమంలో సోమవారం మనస్తాపం చెంది పురుగులమందు తాగింది. కుటుంబ సభ్యులు ఆమెను మదనపల్లె ఆస్పత్రికి తరలించారు.

ఆలయంలో చిరుదొంగలు

- బబుల్‌గమ్‌తో హుండీ నుంచి నోట్లు చోరీ
- సీసీ కెమెరా పుటేజీతో వెలుగులోకి

పలమనేరు : ఆలయాల్లోని హుండీల్లో అత్యంత చాకచక్యంగా చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. పలమనేరు బజారువీధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి రద్దీలేని సమయంలో పిల్లలు తరచూ వస్తున్నారు. దేవుడి ముందు కర్పూరం వెలిగించి మొక్కుకునేవారు. పిల్లలకు సైతం దైవభక్తి ఎక్కువగా ఉందేమోనని వాచ్‌మన్ మిన్నకుండిపోయాడు. హుండీ పైభాగంలో తరచూ నోట్లు కనిపిస్తుండడంతో అర్చకులకు అనుమానం వచ్చింది. ఆలయంలో సీసీ కెమెరాలు అమర్చారు. సోమవారం ఉదయం పుటేజీలను పరిశీలించారు. ముగ్గురు పిల్లలు ఆలయం ఖాళీగా ఉన్న సమయంలో రావడం ఒకరు ఆలయ ద్వారం వద్ద కాపలా ఉండగా మరో కుర్రాడు దేవుడి ముందు మొక్కినట్టు నటిస్తున్నట్టు గమనించారు. మరో కుర్రాడు తన షర్టులో దాచుకున్న ఓ సన్నటి కర్రకు నోట్లో నములుతున్న బబుల్ గమ్‌ను అంటించి దాన్ని హుండీలోకి దొప్పించి డబ్బు పైకి తీసినట్టు గమనించారు. ఇలా భారీగా నోట్లను తస్కరించడం పుటేజీల్లో కనిపించింది. ఆలయ నిర్వాహకులు సత్యప్రకాష్ సీసీకెమెరా పుటేజీలతో సహా స్థానిక పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. ఏడాదికోమారు హుండీని లెక్కిస్తామని, దీంతో ఎంత చోరీ జరిగిందో కచ్చితంగా చెప్పలేమని తెలిపారు. పోలీసులు పిల్లల ఫొటోల ఆధారంగా పట్టణంలో గాలించారు. సోమవారం ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నామని, త్వరలో పూర్తి వివరాలను తెలుపుతామని పోలీసులు పేర్కొన్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్ట్

- ఎర్రచందనం రవాణా విషయంతో తలెత్తిన వివాదం
- హత్య చేసి మృతదేహాన్ని రోడ్డు పక్కన పడేసిన వైనం


నిందితులతో డీఎస్పీ శంకర్, సీఐ రవీంద్ర


చౌడేపల్లె : సదుం మండలంలోని కూరపర్తివారిపల్లె బస్టాప్ వద్ద జూన్ 29వ తేదీన వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన శ్రావణ్‌కుమార్ అలియాస్ డెల్సన్ (28) హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు పలమనేరు డీఎస్పీ శంకర్ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ రవీంద్ర, ఎస్ఐ కె.నాగరాజుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కడప పట్టణంలోని సాయి బాబానగర్‌కు చెందిన ప్రసాద్ కుమారుడు శ్రావణ్‌కుమార్ అలియాస్ డెల్సన్, శ్రీకాళహస్తి అయ్యలనాడు చెరువు వద్ద నివాసమున్న పి.చలపతినాయుడు కుమారుడు పి.వరుణ్‌తో కలిసి ఎర్రచందనం అక్రమ రవాణాకు వాహనాలను సమకూరుస్తున్నాడని తెలిపారు. కొన్ని నెలలుగా వరుణ్‌కు తెలియకుండా శ్రావణ్‌కుమార్ ఎర్రచందనం స్మగ్లర్లకు వాహనాలు సమకూరుస్తున్నాడు. అంతేగాక అవసరమైన సమయంలో వరుణ్ పేరును వాడుకుంటూ వ్యాపారం చేస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వరుణ్ ఎలాగైనా శ్రావణ్‌కుమార్ అడ్డు తప్పించాలని నిర్ణయించుకున్నాడు.

పథకం ప్రకారం అతన్ని వైఎస్సార్ కడప జిల్లా నుంచి తిరుపతికి రప్పించుకున్నాడు. ముందుగానే వరుణ్ ఇన్నోవా వాహనంతోపాటు రైల్వేకోడూరు మండలం అబ్బిరాజువారిపల్లె గ్రామానికి చెందిన సుబ్బరామరాజు కుమారుడు డి.నాగేశ్వరరాజును ఏర్పాటుచేసుకొన్నాడు. తిరుపతికి వచ్చిన శ్రావణ్ కుమార్, వరుణ్, నాగేశ్వరరాజు ఒక బార్‌లో మద్యం సేవించారు. మళ్లీ మద్యం తీసుకుని ఇన్నోవా వాహనంలో పులిచెర్ల మండలం పాళంవారిపల్లె వద్దకు చేరుకున్నారు. అక్కడ మద్యం సేవించారు. మద్యం మత్తులో ఉన్న శ్రావణ్‌కుమార్‌పై వరుణ్ దాడిచేశాడు. అతని కేకలు విన్న గ్రామస్తులు అక్కడికి రావడంతో అదే వాహనంలో ముగ్గురూ కలిసి సదుం మండలం కలికిరి రోడ్డులోని కూరపర్తివారిపల్లె బస్టాప్ సమీపానికి వచ్చారు.

స్క్రూడ్రైవర్‌తో పొడిచి.. వాహనం ఎక్కించి.. హత్య

అక్కడ శ్రావణ్‌కుమార్ ఛాతీపై స్క్రూడ్రైవర్‌తో పొడిచి తలపై బండరాయితో మోది ఇన్నోవా వాహనాన్ని ఎక్కించి కిరాతకంగా హత్య చేశారు. పోలీసులు గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసుగా నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టి ఇద్దరి నిందితులను సోమల మండలం మేటి మంద వద్ద అరెస్ట్ చేశారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. హత్య కేసును ఛేదించిన సీఐ రవీంద్ర, ఎస్ఐ నాగరాజు, సబ్‌డివిజనల్ స్పెషల్ క్రైం పార్టీ యల్లప్ప, నీలామోహన్, రాజేంద్రప్రసాద్‌ను డీఎస్పీ శంకర్ అభినందించారు. త్వరలో ఎస్పీ చేతులమీదుగా రివార్డు అందజేసేలా సిఫార్సుచేసినట్టు చెప్పారు.

భవిష్యం



మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

రేపు డిప్లొమా ఫార్మశీ కోర్సులకు కౌన్సెలింగ్

తిరుపతి ఎడ్యుకేషన్: డిప్లొమా ఫార్మశీ కోర్సులకు సంబంధించి విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన(కౌన్సెలింగ్) బుధవారం జరుగుతుంది. ఆ మేరకు తిరుపతి కపిలతీర్థం రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీలో ఉత్తీర్ణులై ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు డిప్లొమా ఫార్మశీ–2017ర్యాంకు కార్డు, పది, ఇంటర్ మార్కుల జాబితా, 4వ తరగతి నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్, టీసీ, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు ఒరిజినల్స్‌తో పాటు రెండు సెట్ల జిరాక్స్‌ను వెంట తీసుకురావాలని తెలిపారు. ఓసీ, బీసీ విద్యార్థులు వెయ్యి రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.500 ప్రాసెసింగ్ ఫీజు కింద చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఒకటి నుంచి చివరి ర్యాంకు వరకు విద్యార్థులు 30వ తేదీ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని, కౌన్సెలింగ్ పూర్తిచేసుకున్న విద్యార్థులు 30, 31వ తేదీల్లో ఆప్షన్స్ పెట్టుకోవచ్చని తెలిపారు.సెప్టెంబర్ ఒకటో తేదీ సాయంత్రం ఆరు గంటల తరువాత అలాట్‌మెంట్ వివరాలు సెల్‌ఫోన్ మెసేజ్ ద్వారా అందుతాయని ఆయన పేర్కొన్నారు.

రేపటి నుంచి రైతులకు శిక్షణ

యూనివర్సిటీక్యాంపస్: శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో నిరంతర పశువైద్య విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు, నిరుద్యోగ యువతకు బుధవారం నుంచి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ శోభామణి తెలిపారు. 30న గొర్రెలు, మేకల పెంపకంపై అవగాహన, 31న విలువ ఆధారిత పాలు, మాంస ఉత్పత్తుల తయారీపై 30 మంది రైతులకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే రైతులకు ఉచిత భోజనం, బస్సు చార్జీలు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పేర్లు నమోదు చేసుకోవడానికి 7995008907 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

నేడు కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం

- తిరుచానూరులో ఆర్జితసేవలు రద్దు

తిరుచానూరు: తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు జరిగే పవిత్రోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం సేవ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా వేకువజామునే అమ్మవారిని సుప్రభాతంతో నిద్ర మేల్కొల్పి నిత్యకైంకర్యాలు నిర్వహిస్తారు. ఉదయం 6 నుంచి 9గంటల వరకు 18 రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో తయారుచేసిన లేపనంతో ఆలయ సన్నిధి గోడలను శుభ్రపరచనున్నారు. అనంతరం అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా మంగళవారం ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ వంటి ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు.

31 నుంచి కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

తిరుపతి ఎడ్యుకేషన్: తుమ్మలగుంట రోడ్డులోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థలో మెప్మా ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ బీవీ.రామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 90 రోజుల కాలవ్యవధి కలిగిన అకౌంటింగ్ అసిస్టెంట్ యూజింగ్ ట్యాలీ కోర్సుకు ఇంటర్ పాస్/డిగ్రీ పాస్/ఫెయిల్, అలాగే 90రోజుల కాల వ్యవధి కలిగిన డెస్క్‌టాప్ పబ్లికేషన్స్ కోర్సుకు పదో తరగతి విద్యార్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి ప్రతి రోజు మధ్యాహ్నం 2గంటలకు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 32ఏళ్లలోపు వయసు ఉన్న వారు అర్హులని, ఆసక్తి ఉన్న వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పదో తరగతి, ఇంటర్ మార్క్స్ లిస్టుతో పాటు ఆరు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. శిక్షణానంతరం అర్హులైన అభ్యర్థులకు ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 0877–7970162, 98667 69722 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

1న ట్రైనీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

వరదయ్యపాళెం: శ్రీసిటీలోని ఇసుజు పరిశ్రమలో ట్రైనీ ఉద్యోగాలకు (అప్రెంటిస్‌షిప్) సెప్టెంబర్ ఒకటో తేదీ ఇంటర్వ్యూలు జరగనున్నట్లు శ్రీసిటీ హెచ్‌ఆర్ శివకుమార్ రెడ్డి తెలిపారు. 18–22 మధ్య వయసు కలిగి 2016 లేదా 2017 విద్యాసంవత్సరంలో మెకానికల్, ఆటోమొబైల్, ఈఈఈ, కెమికల్, మేకట్రానిక్స్‌లో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు (అబ్బాయిలు మాత్రమే) ఇందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. డిప్లొమా ఉత్తీర్ణత సర్టిఫికెట్లతో సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు శ్రీసిటీలోని చెన్నై బిజినెస్ స్కూల్ వద్ద ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఏడాది శిక్షణలో నెలకు రూ. 10 వేల జీతంతోపాటు సబ్సిడీ విధానంలో భోజన, బస వసతులు ఉంటాయని తెలిపారు.

నేడు మహతిలో చిత్రకళా నృత్య వైభవం

తిరుపతి కల్చరల్: టీటీడీ సౌజన్యంతో మహతి కళాక్షేత్రంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు చిత్రకళా నృత్య వైభవం అనే అపూర్వ చిత్రకళ అవధాన కూచిపూడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి పాండ్ర సురేంద్ర నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అద్భుత కళాసృష్టి చేసే కళా అవధాని సింగంపల్లి సత్యనారాయణతో పృచ్ఛకుల అవధాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే రష్యా తపస్య అకాడమీ ఆఫ్ కూచిపూడి అధినేత్రి డాక్టర్ పద్మరాగిణి కళాబృందంచే నృత్య ప్రదర్శన నిర్వహిస్తారని తెలిపారు.

ఓపెన్ వర్సిటీ అడ్మిషన్ల గడువు పెంపు

చిత్తూరు కార్పొరేషన్: డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీలో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లలకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో అడ్మిషన్ కోసం ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా సెప్టెంబర్ 7వ తేదీ వరకు, రూ.200 ఆలస్య రుసుముతో అక్టోబర్ ఐదో తేదీ వరకు ఫీజు కట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంటర్, ఇంటర్ ఒకేషనల్, ఇంటర్ ఓపెన్ స్కూల్, రెండు సంవత్సరాల ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, 2013–2017 సంవత్సరం వరకు ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించిన అర్హత పరీక్షల్లో పాస్ అయిన వారందరూ అర్హులని తెలిపారు. విద్యార్హత సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకుని అధ్యయన కేంద్రం వద్ద సంప్రదించాలని కోరారు. వివరాలకు 96185 10006 నంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు.

స్వచ్ఛథాన్ పోటీలకు ఆహ్వానం

చిత్తూరు కార్పొరేషన్: కేంద్ర మంత్రిత్వశాఖ నిర్వహించే స్వచ్ఛథాన్ 1.0 పోటీల్లో కళాశాలలు, పాఠశాలలు స్వచ్ఛాంధ్ర సంస్థలు, ఉద్యోగులు పాల్గొన్నవచ్చని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఆరు రకాల అంశాల మీద పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఎంట్రీలకు గురువారంలోపు sac.ap. gov.in వెబ్‌సైట్‌లో SBM graminలో సీరియల్ సంఖ్య 22లో వివరాలు పొందుపరచవచ్చని వివరించారు.

రేపు జిల్లా టీ-20 క్రికెట్ జట్టు ఎంపిక

పీలేరు: జిల్లా టీ–20 క్రికెట్ జట్టు ఎంపిక బుధవారం నిర్వహించనున్నట్లు జిల్లా టీ–20 సూపర్ క్రికెట్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి కే. అద్వైత తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు గుంటూరులో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9701515415, 9618489985 నంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

తిరుపతి బులియన్

బంగారం	
24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,200
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,795
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 40,267
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 42.20

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్డ్	స్కిన్‌లెస్
86	96	136	151

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.5/26.5°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/ కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/ కనిష్ఠ
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు




మూవీస్ నౌ

ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో

ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్

ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్

ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్

ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

మన చిత్తూరు

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505, శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347
బాలసుందరం (రూరల్) - 9440939873, కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325



ప్రోత్సహిస్తే.. సింధూలే



నేడు జాతీయ క్రీడాదినోత్సవం

చిత్తూరు ఎడ్యుకేషన్: క్రీడల్లో పిల్లలను ప్రోత్సహిస్తే ప్రతి ఇంటిలోనూ ఒక పీవీ సింధూ తయారవుతుంది. ప్రోగ్రెస్ కార్డుల్లోని గ్రేడుల కోసం వెచ్చించే సమయంలో పదో వంతు వ్యాయమ విద్యపై దృష్టి పెట్టినా పిల్లలు మేటి క్రీడాకారులవుతారు. నిరంతరం పుస్తకాలతో పడే కుస్తీకి కాస్త విరామమిచ్చి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో తర్ఫీదునిప్పిస్తే దేశం మెచ్చే క్రీడారత్నాలు ప్రతి ఇంటా మెరుస్తారు. క్రీడామైదానం కూడా దేవాలయమే అనే వాస్తవాన్ని గ్రహిస్తే పతకాలు, గౌరవప్రతిష్టలు వస్తాయని పలువురు క్రీడా నిపుణులు సూచిస్తున్నారు.

తమ పిల్లలు బాగా చదువుకోవాలని, ర్యాంకుల పట్టికలో ముందు ఉండాలని తల్లిదండ్రులందరూ ఎంతో తపన పడుతుంటారు. పిల్లలకు ఏమాత్రం తీరిక లేకుండా విద్యాసంస్థల్లో టీచర్లు పాఠాలు బోధిస్తుంటారు. తమ పిల్లలు ఎంత సేపు డాక్టర్లు, ఇంజినీర్లుగా చూడాలనే కోరిక తల్లిదండ్రుల్లో అధికంగా చూస్తుంటాం. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించకపోవడం వల్లే అంతర్జాతీయ స్థాయిలో అరకొరగా పతకాలు సాధిస్తున్నామన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలి. ఇటీవల జరిగిన రియో ఒలింపిక్స్‌లో 125 కోట్ల జనాభా ఉన్న దేశం కేవలం రెండు పతకాలు సాధించడం జరిగింది. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు మన క్రీడల పరిస్థితి ఎలా ఉందో.

నూతన విధానాలు రావాలి

ప్రభుత్వ క్రీడల్లో నూతన విధానాలు తీసుకురావాలని క్రీడాభిమానులు కోరుతున్నారు. అప్పుడే ప్రపంచ దృష్టిలో దేశ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నా వారి తల్లిదండ్రులు చిన్న వయసులోనే వాటికి దూరం చేసి చదువే చివరి ఆప్షన్‌గా సూచిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆటగాళ్ల పిల్లలే కొంతమేరకు క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్నారన్న భావన ఉంది. సైనా నెహ్వాల్, పీవీ సింధులు ప్రపంచ స్థాయిలో బ్యాడ్మింటన్ ఆడుతూ పతకాలు సాధిస్తున్నారు. వారి తల్లిదండ్రులు క్రీడాకారులు కావడంతో వారిలో ఉన్న ఆసక్తితో తమ పిల్లలను క్రీడాల వైపు ప్రోత్సహిస్తున్నారని చెబుతున్నారు.



ఆట బతుకునిస్తుంది..

గతంలో తల్లిదండ్రులు వారి పిల్లలు క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడలు ఆడుతుంటే ఆట ఏమైనా తిండిపెడుతుందా..? అని కన్నెర్ర చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి ఆ ఆటే బతుకునిస్తోందనడంలో సందేహం లేదు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం, ప్రభుత్వం ప్రకటించే నజరానాలు, సంఘంలో వచ్చే గుర్తింపు, గౌరవమర్యాదలు క్రీడాకారులు ఎన్నటికీ మరిచిపోరు.

– రవీంద్రారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్, కాణిపాకం



జిల్లాలో క్రీడల పరిస్థితి అంతంతే..

జిల్లాలో క్రీడాకారులకు కొదవ లేకున్నా పతకాల వేటలో వెనుకంజలో ఉన్నారు. ఒకరిద్దరు తప్ప మిగిలిన వారు ప్రతిభ చూపలేకపోతున్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులు పైరవీకారుల వల్ల పైస్థాయికి పోలేకపోతున్నారు. క్రీడల నిర్వహణలో లోపాలు, క్రీడాసామగ్రి అందుబాటులో లేకపోవడం తదితర కారణాల వల్ల విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపలేకపోతున్నారు. *– భానుప్రకాష్, విద్యార్థి సంఘం నాయకుడు*



పరికరాలు, నిధులు ఇవ్వాలి

ప్రభుత్వాలు క్రీడల నిర్వహణలో నూతన సంస్కరణలు తీసుకురావాలి. క్రీడల నిర్వహణకు అవసరమైన పరికరాలు, నిధులను సకాలంలో విడుదల చేయాలి. విద్యార్థులు పోటీలకు వెళ్లేందుకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలి. జిల్లాలోని పలు పాఠశాలల్లో భర్తీకి నోచుకోని పీఈటీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

– కృష్ణ, వ్యాయమ ఉపాధ్యాయుడు (28సీటీఆర్ 16)



అన్ని పాఠశాలల్లో పీఈటీలను నియమించాలి

జిల్లాలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పీఈటీలను నియమించాలి. విద్యార్థుల నిష్పత్తి ప్రకారం పీఈటీలు లేకపోవడం వల్లే పిల్లలకు క్రీడలు సరిగ్గా నేర్పించలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ పరిస్థితి మారాలి.

– గిరిప్రసాద్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు

రోడ్డుభద్రతా నియమాలు పాటించాలి

చిత్తూరు అర్బన్: ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని ట్రాఫిక్ డీఎస్పీ కేశప్ప సూచించారు. సోమవారం స్థానిక కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆటోలు, టాటాయెస్, ఈచర్ వాహనాల డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం ప్రతి వాహన చోదకుడి నుంచి ప్రమాణపత్రాలను తీసుకున్నట్లు తెలిపారు. డ్రైవర్లందరూ విధిగా వాటిని పాటించాల్సిందేనన్నారు. డ్రైవర్లు సామర్థ్యానికి మించి ప్రయాణికులను కుర్చోబెట్టుకోవడం, లగేజీ ఎక్కించుకోవడం వంటివి జరిగితే భారీ జరిమానా తోపాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. లగేజీ ఆటోలు, టాటాయెస్, ఐచర్ వాహనాలను ఉదయం 8.30 నుంచి రాత్రి 8.30 గంటల లోపే నగరాల్లో సంచరించాలని, ఆ పై వాహనాలన్నీ విజయ డెయిరీ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లోనే పెట్టుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ రాజశేఖరబాబు ప్రారంభించిన యాప్‌ను స్మార్ట్‌ఫోన్లు కలిగిన వారు డౌన్‌లోడ్ చేసుకుని వాటిలో పేర్కొన్న సూచనలు, పాటించాల్సిన నిబంధనలను అనుసరించాలన్నారు. అనంతరం డ్రైవర్లతో డీఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సీఐ వేణుగోపాల్, ఎస్ఐలు మనోహర్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



వాహన చోదకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ వెంకటప్ప

ఆర్టీసీ డిపోలో..

చిత్తూరు అర్బన్: రహదారి భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని చిత్తూరు టూటౌన్ సీఐ వెంకటప్ప కోరారు. సోమవారం స్థానిక ఆర్టీసీ డిపో రోడ్డులో పలువురు వాహన చోదకుల చేత రోడ్డు భద్రత పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపి ఏదైనా ప్రమాదాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ప్రధానంగా వాహన చోదకులు హెల్మెట్లు పెట్టుకోవాలని సూచించారు.

ముద్రగడ అరెస్టు దారుణం



మాట్లాడుతున్న జిల్లా బలిజ జేఏసీ నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న ముద్రగడ పద్మనాభాన్ని పోలీసులు అరెస్టు చేయడం దారుణమని జిల్లా బలిజ జేఏసీ నాయకులు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బలిజలను బీసీలో చేరుస్తామని సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పాదయాత్రకు పూనుకున్న ముద్రగడను అరెస్టు చేసి, నాయకులపై లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. జిల్లా నాయకులు మధు, టీక్కీ, రామ్మూర్తి, అనిల్ రాయల్స్ పాల్గొన్నారు.

దుర్గమ్మ హుండీ లెక్కింపు



నగదు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

చిత్తూరు రూరల్: స్థానిక దుర్గాంబ దేవస్థాన హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన లెక్కింపు మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టింది. 55 రోజులగాను రూ.3,60,250 భక్తులు కానుక రూపంలో సమర్పించుకున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులను ఖర్చు చేస్తామని వారు పేర్కొన్నారు. లెక్కింపులో సిబ్బంది వీ.కే విశ్వనాథం, డి. రమేష్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురం ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలి

– రెవెన్యూ సిబ్బంది ధర్నా



నినాదాలు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

చిత్తూరు రూరల్: నాగలాపురం తహసీల్దార్ రేణుకపై స్థానిక ఎస్ఐ అక్రమంగా కేసు బనయించారని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిత్తూరు రెవెన్యూ సిబ్బంది డిమాండ్ చేశారు. ఏపీ రెవెన్యూ అసోసియేషన్ ఆదేశాల మేరకు వారు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నాకు దిగారు. గంటపాటు నినాదాలతో హోరెత్తించారు. ఒకవ్యక్తికి పట్టాదారు పాస్ బుక్ ఇవ్వలేదనే సాకుతో నాగలాపురం తహసీల్దార్‌పై కేసు నమోదు చేయడం ముమ్మాటికీ దౌర్జన్యమని మండిపడ్డారు. ప్రసన్న, బాలకృష్ణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థిని



విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రిన్సిపల్

బైరెడ్డిపల్లె: ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరులో ఈ నెల 26, 27 తేదీల్లో రాష్ట్రస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శారద ఈ క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరించింది. దీంతో ఆమెను జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్రమణ తెలిపారు. శారద జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

గిడుగు జయంతి వేడుకలకు తరలిరండి



గిడుగు జయంతోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

తిరుపతి కల్చరల్: మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టే గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆ సంస్థ చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీదేవి కాంప్లెక్స్‌లో ఆయన సోమవారం గిడుగు జయంతోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల బైపాస్ రోడ్డులోని శ్రీసాయి ఫ్రెష్‌పుడ్ హోటల్లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు గిడుగు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవహారిక భాషాభివృద్ధికి తనదైన రచనలతో కృషి చేస్తున్న రచయిత పేరూరు బాలసుబ్రమణ్యంను గిడుగు సేవా పురస్కారంతో ఘనంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి అధ్యక్షుడు కె.జయచంద్ర, కార్యదర్శి కేఎన్.రాజా, కళాకారులు పొన్నాల జేజిరెడ్డి, నాగేశ్వరాచారి, ఆకేపాటి నారాయణరెడ్డి, సుబ్రమణ్యం, ఎ.గోపిరెడ్డి పాల్గొన్నారు.

వెటర్నరీలో ఐసీఏఆర్ కమిటీ పర్యటన



వీసీ హరిబాబుతో సమావేశమైన కమిటీ సభ్యులు

యూనివర్సిటీ క్యాంపస్: భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) పీర్ రివ్యూ కమిటీ సోమవారం వెటర్నరీ యూనివర్సిటీని సందర్శించింది. నలుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీ సోమవారం మధ్యాహ్నం వెటర్నరీ యూనివర్సిటీకి చేరుకుంది. రాజస్థాన్ వెటర్నరీ యూనివర్సిటీ మాజీ వీసీ గాలెట్ చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో ఐవీఆర్ఐ బ్యాక్టీరియా విభాగం మాజీ జాయింట్ డైరెక్టర్ రిషేంద్ర వర్మ, ఉత్తరాఖండ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ ఫిషరీ రీసెర్చ్ డైరెక్టర్ ఏకేసింగ్, న్యూఢిల్లీలోని ఐసీఆర్ఐ ఏడీఓ వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ 7 రోజుల పాటు వర్సిటీలో పర్యటిస్తుంది. ఈ కమిటీ తన పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం వీసీ హరిబాబుతో సమావేశమైంది. వర్సిటీలోని వివిధ విభాగాల ప్రగతిని వీసీ కార్యాలయ సాంకేతిక అధికారి రవి పవర్ పాయింట్ ద్వారా కమిటీకి వివరించారు. వర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలలు, కరికులం, పరీక్ష విధానం, పరిశోధన కేంద్రాలు, రీసెర్చ్ ప్రాజెక్ట్‌లు, విస్తరణ కార్యక్రమాలు, బడ్జెట్ తదితర అంశాలను ఈ పవర్ పాయింట్‌లో వివరించారు. తిరుపతి వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ ఈశ్వరప్రసాద్, డెయిరీ డీన్ కోటి లింగారెడ్డి తమ కళాశాల వివరాలను కమిటీకి అందించారు. అక్రిడిటేషన్ రెన్యువల్ ప్రక్రియలో భాగంగా సౌకర్యాలను కమిటీ పరిశీలించింది. డీన్ చంద్రశేఖర్‌రావు, విస్తరణ, పరిశోధనా సంచాలకులు శ్రీనివాసులు, రాఘవరావు, డెయిరీ డీన్ పద్మనాభరెడ్డి, డీన్ సర్జన్ రావు, ఫిషరీ డీన్ రమణ, కంప్ట్రోలర్ వసంతకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ రామాంజనేయులు, రిజిస్ట్రార్ గంగరాజు, పీఆర్ఓ త్రివేణి పాల్గొన్నారు.

దారుణం



- బ్యాంకు రుణాలు అంతంతమాత్రం
- కానరాని మహిళా సాధికారత
- రెండేళ్లుగా అందని వడ్డీలేని రుణాల మొత్తాలు
- ప్రభుత్వ పథకాల అమలుకే వెలుగు సిబ్బంది
- పొదుపు సంఘాల ఆర్థిక స్వావలంబన గాలికి

పొదుపు సంఘాల మహిళలు రుణాలు అందక అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. బ్యాంకు రుణాలు అందించడంలో కీలకంగా వ్యవహరించే వెలుగు సిబ్బంది ప్రభుత్వ పనులకే పరిమితమై పోయారు. ఫలితంగా డ్వాక్రా సంఘాలకు బ్యాంకు రుణాలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. దీనికితోడు గత రెండేళ్లుగా వడ్డీ లేని రుణాల మొత్తాలు అందించడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. డ్వాక్రా మహిళలు ఆర్థిక స్వావలంబన చెందాల్సింది బదులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి, దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.

చిత్తూరు (కలెక్టరేట్):జిల్లాలో మొత్తం 65,183 డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయి. అందులో సభ్యులుగా దాదాపు 6.5 లక్షల మంది మహిళా సభ్యులు ఉన్నారు. సంఘాల్లోని సభ్యులు ఎప్పటికప్పుడు పొదుపు మొత్తాలను బ్యాంకుల్లో జమ చేయడం, బ్యాంకుల నుంచి రుణాలు పొందడం, సంఘాలను పటిష్టంగా నడపడం తదితర అంశాల్లో వెలుగు సిబ్బంది తోడ్పాటు అందించాల్సి ఉంది. కాంట్రాక్టు పద్ధతిన పనిచేసే వెలుగు సిబ్బందికి వేతనాలను కూడా ప్రభుత్వం అంతంత మాత్రంగానే అందిస్తూ డ్వాక్రా సంఘాలను నడిపించేస్తోంది.

పథకాల అమలుకే పరిమితం

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్వాక్రా సంఘాల అభివృద్ధి కుంటుపడింది. దీనికంతటికి డ్వాక్రా సంఘాలకు తోడ్పాటు అందించే వెలుగు సిబ్బందిని ఇతర పనులకు ఉపయోగించుకోవడమే కారణంగా చెప్పాలి. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న వివిధ పథకాల అమల్లో వెలుగు సిబ్బందిని కీలకం చేస్తోంది. పథకాల అమల్లో ఎలాంటి అనుభవం లేని వెలుగు సిబ్బందికి ఏకంగా లక్ష్యాలను విధిస్తూ వెట్టి చాకిరీ చేయించుకుంటోంది. రైతులు సాగుచేసే పంటల ఈ క్రాప్ బుకింగ్, వ్యవసాయ యంత్ర పరికరాల మంజూరు, ఫసల్ బీమా లబ్ధిదారుల ఎంపిక, పండ్ల తోటల పెంపకం, రహదారుల పక్కలో మొక్కల పెంపకం, బిందు పరికరాల కేటాయింపుకు లబ్దిదారుల ఎంపిక, పశుగ్రాస క్షేత్రాల ఎంపిక, మరుగుదొడ్ల నిర్మాణాలు తదితర అంశాల్లో పూర్తిగా వెలుగు సిబ్బందే కీలకం. వెలుగు సిబ్బంది అదనపు విధులు నిర్వర్తించినా వేతనాలు మాత్రం పెంచక, ఉచిత సేవలు పొందుతూ శ్రమ దోపిడీ చేస్తోంది.

బ్యాంకు రుణాలు అంతంతమాత్రం

ఈ ఏడాదికి జిల్లాలోని డ్వాక్రా సంఘాలకు బ్యాంకు రుణాలు రూ.1,239 కోట్ల మేరకు అందించాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు రూ.279 కోట్ల మేరకు మాత్రమే అందించారు. అదికూడా బ్యాంకర్లే శ్రద్ధ చూపి, క్షేత్రస్థాయిలో డ్వాక్రా సంఘాలతో సంప్రదించి రుణాలు ఇస్తున్నందున ఈ మేరకు లక్ష్యాలను సాధించగలిగారని కొందరు అధికారులు తెలియజేస్తున్నారు. వెలుగు సిబ్బంది నిత్యం ప్రభుత్వ పథకాల అమల్లో బిజీగా ఉండడంతో, డ్వాక్రా సంఘాల పనులు చేయలేక చేతులెత్తేస్తున్నారు. దీంతో బ్యాంకు రుణాల చెల్లింపులు పూర్తి చేసుకుని, తిరిగి రుణాలు పొందేందుకు జిల్లా వ్యాప్తంగా దాదాపు 12 వేల సంఘాలు నెలల తరబడి ఎదురు చూస్తున్నాయి. సకాలంలో రుణాలు అందకపోవడంతో సంఘాల్లోని మహిళలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక ఇబ్బందులు పడుతున్నారు.

అందని వడ్డీలేని రుణాలు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో వడ్డీలేని రుణాలను అమలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలికే రీతిలో వ్యవహరిస్తోంది. వడ్డీలేని రుణాల కింద చెల్లించిన వడ్డీ మొత్తాలను ఏ నెలకు ఆ నెల చివరన ఆయా సంఘాల వ్యక్తిగత ఖాతాలకు జమచేయాలి. అయితే 2015 సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు వడ్డీలేని రుణాల మొత్తాలను చెల్లించడంలో ప్రభుత్వం మొండిచేయి చూపుతోంది. ప్రతి నెలా జిల్లాలోని అన్ని సంఘాలకు గాను రూ.10 కోట్ల మేరకు వడ్డీల మొత్తాలను చెల్లించాల్సి ఉంది. రెండేళ్లుగా ఈ చెల్లింపులు పెండింగ్‌లో ఉండడంతో ఇప్పటికి దాదాపు రూ.240 కోట్ల మేరకు వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.

పారిశ్రామిక రంగంతో ఉపాధి



సదస్సులో ప్రసంగిస్తున్న వీసీ దామోదరం

యూనివర్సిటీ క్యాంపస్: ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కావాలంటే పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి సాధించాలని ఎస్వీయూ వీసీ దామోదరం పేర్కొన్నారు. ఎస్వీయూ సెనేట్‌హాల్‌లో 'సర్వీస్ మార్కెటింగ్ ఇన్ ఎమర్జింగ్ గ్లోబల్ ఎకానమీ' అనే అంశంపై జాతీయ సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సు ఒక ప్రాంత సామాజిక, ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఆర్థిక సరళీకృత విధానాలు, సేవా రంగాల్లో మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. మనదేశంలో వ్యవసాయ ఆధారిత వ్యవస్థ ఉన్నప్పటికీ ఇతర రంగాలు కూడా అభివృద్ధి సాధించాయన్నారు. రిటైల్ రంగంలో పెట్టుబడులు పెరిగాయన్నారు. మాజీ వీసీ మురళీ, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ ప్రసాద్, భారతీయార్ యూనివర్సిటీ మాజీ వీసీ వెంకటపతి, సదస్సు డైరెక్టర్ దుర్గారావు పాల్గొన్నారు.

కరువు నివారణ చర్యలు చేపట్టాలి

తిరుపతి కల్చరల్: జిల్లాలో కరువు సమస్య తీవ్రంగా ఉందని, ఈ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్రనాథ్, పి.వెంకటరత్నం డిమాండ్ చేశారు. ఈ మేరకు కరువు నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం సబ్-కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు అదునుకు పడకపోవడంతో వేరుశనగ, టమాటా పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. సత్వరమే కరువు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్-కలెక్టర్ నిషాంత్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. వ్యవసాయ కార్మిక నాయకులు ఎ.చిన్నరాజ్, తులసి రాజన వెంకటయ్య, కె.తరుణ్, వి.లక్ష్మయ్య, శివ పాల్గొన్నారు.

ప్రపంచానికి సత్తా చాటిన రామ్‌కుమార్

- సీఎం దృష్టికి సైతం తీసుకెళ్లి సన్మానం
- చిత్తూరులో రూ.30 లక్షలతో టెన్నిస్ కోర్టులు
- పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి వెల్లడి
- స్వర్ణ పతక సాధకుడికి ఘన సన్మానం



రామ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ తదితరులు

చిత్తూరు అర్బన్: చిత్తూరు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రామ్‌కుమార్ క్రీడల్లో సత్తా చాటి చెప్పి జిల్లా పేరును ప్రపంచానికే తెలియజేశారని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథరెడ్డి కొనియాడారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని లాస్ ఏంజెల్స్‌లో ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకు జరిగిన ప్రపంచ పోలీస్ అగ్నిమాపక క్రీడా పోటీల్లో టెన్నిస్ డబుల్స్ విభాగం నుంచి ఎన్‌టీవీ రామ్‌కుమార్ స్వర్ణ పతకం సాధించిన విషయం తెలిసిందే. సోమవారం చిత్తూరు నగరంలోని ఓ కల్యాణ మండపంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో రామ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ వందలాది దేశాలు పాల్గొన్న ఈ క్రీడల్లో రామ్‌కుమార్ స్వర్ణ పతకం సాధించడం అభినందించాల్సిన విషయమన్నారు. ప్రభుత్వం తరపున ఈయన్ను అభినందిస్తామన్నారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానన్నారు. ఇక చిత్తూరులో టెన్నిస్ క్రీడాకారుల కోసం రూ.30 లక్షలతో రెండు సింథటిక్ కోర్టులను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

నేనూ టెన్నిస్ క్రీడాకారుడినే...

జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ తాను కూడా టెన్నిస్ క్రీడాకారుడినేనని.. రామ్‌కుమార్ సాధించిన ఘనత దేశానికే గర్వకారణమన్నారు. చిత్తూరు ఎస్పీ రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తూ రామ్‌కుమార్ క్రీడల్లో రాణించడం హర్షణీయమన్నారు. రామ్‌కుమార్ మాట్లాడుతూ తన తండ్రి శ్రీరాములునాయుడు టెన్నిస్‌లో గురువని, ఆయన నేర్పించిన విద్యే ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుత ఎస్పీ రాజశేఖర్ బాబు, గత ఎస్పీ శ్రీనివాస్ ప్రోత్సాహం మరువలేనిదన్నారు. ఇక టాలెంట్ ఉన్నా తనను స్పాన్సర్ చేసిన శ్రీసిటీ యాజమాన్యం సాయం ఎప్పటికీ మరువలేనిదన్నారు. మరో రెండేళ్ల తరువాత చైనాలో జరిగే ప్రపంచ పోలీసు అగ్నిమాపక క్రీడా పోటీల్లో వ్యక్తిగత పతకం సాధిస్తానన్నారు. అనంతరం మంత్రి, కలెక్టర్, ఎస్పీ తదితరులు రామ్‌కుమార్, ఆయన సతీమణి పద్మజను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. నగర మేయర్ హేమలత, జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, ట్రైనీ కలెక్టర్ కీర్తి, ఏఎస్పీ రాధిక, చిత్తూరు ఎమ్మెల్యే సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల గోడు పట్టదా?

- చాలీచాలని జీతాలతో ఇక్కట్లు
- హామీలను విస్మరించిన ప్రభుత్వం

ప్రభుత్వాలు మారినా వీఆర్‌ఏల బతుకుల్లో మార్పు రావడం లేదు. వారి సమస్యలను పరిష్కరించే నాథుడే కనిపించడం లేదు. ఎన్నికల సమయంలో అది చేస్తాం..ఇది చేస్తాం అంటూ పలు హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.


సమస్యల పరిష్కారం కోసం వీఆర్‌ఏల ఆందోళన (ఫైల్)

పెద్దతిప్పసముద్రం: 1986లో గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్‌ఏ) సంఘం వ్యవస్థ అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినా, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనా, అనధికారికంగా చెట్లు నరికినా, బయట గ్రామాల నుంచి వలస వచ్చినా, తుపాను హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేయాలన్నా, ఎవరి భూమి ఏ సర్వే నంబర్‌లో ఉంది, రైతుల వివరాలు బహిర్గతం చేయాలన్నా వీఆర్‌ఏల పాత్ర కీలకం. ప్రభుత్వాలు వారితో గొడ్డుచాకిరి చేయించుకుంటున్నాయే తప్ప సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక వీఆర్‌ఏల రేషన్‌కార్డుల్లో కోత విధించింది. అంతేగాక ఎన్నికల సమయంలో వీఆర్‌ఏలను రెగ్యులర్ చేసి జీతాలు పెంచుతామని హామీ ఇచ్చినా ఆచరించడంలో పాలకులు విఫలమయ్యారన్న ఆరోపణలున్నాయి.

అత్తెసరు వేతనాలు..

తెలంగాణతో పోలిస్తే మన రాష్ట్రంలో వీఆర్‌ఏలకు అత్తెసరు వేతనాలు ఇస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నెలకు రూ.10,500 జీతంతో పాటు డబుల్ బెడ్ రూం ఇల్లు, డీఏ రూ.100 నుంచి రూ.200కు పెంచుతూ వీఆర్‌ఏలకు పెద్దపీట వేసింది. ఆంధ్ర రాష్ట్రంలో నెలకు కేవలం రూ.6,500 వేతనంతో పాటు రూ.100 డీఏతో సరిపెడుతోంది. ఈ కారణంగా జిల్లాలోని 1,705 మంది వీఆర్‌ఏలు దుర్భర జీవితం గడుపుతున్నారు.

010 పద్దును పునరుద్ధరించాలి..



రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్‌ఏలను రెగ్యులర్ చేయాలి. 2014 ఫిబ్రవరి వరకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించిన ప్రభుత్వం అనంతరం పద్దును రద్దు చేయడం దారుణం. 10వ పీఆర్‌సీ అమలు చేసి 010 పద్దును పునరుద్ధరించాలి. పక్క రాష్ట్రంలో జీతాలు పెంచి వీఆర్‌ఏలకు పెద్దపీట వేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయాలి. కార్డులు పునరుద్ధరించాలి. **-అల్లాబక్ష్, వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు**

దుర్భర జీవితాలు..



చాలీచాలని జీతాలతో వీఆర్‌ఏలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. జీతాలు పెంచాలి. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలి. మృతి చెందిన వీఆర్‌ఏల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు తిరిగి ఉద్యోగం ఇవ్వాలి. ఈ మేరకు ఆందోళనలు చేసినా ప్రయోజనం శూన్యం. ప్రభుత్వం చిరుద్యోగుల అవసరాలను గుర్తించి, ఆ దిశగా చర్యలు చేపట్టాలి. **-వక్కల శ్రీనివాసులు, వీఆర్‌ఏ, పీటీఎం**

సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నీలో విజయం

మదనపల్లె సిటీ: మదనపల్లె మండలం ఆరోగ్యవరంలో సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నీ హోరాహోరీగా సాగుతోంది. ఉదయం రెండు మ్యాచ్‌లు, మధ్యాహ్నం రెండు మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో నాయుడుపేట–గద్వాల్ జట్లు పోటీపడగా నాయుడుపేట జట్టు విజయం సాధించింది. ఏలూరు–మదనపల్లె జట్టు తలపడగా ఏలూరు జట్టు విజయదుందుభి మోగించింది. వేలూరు–పరిగి జట్లు పోటీపడగా వేలూరు జట్టు విజయం సాధించింది. ఆరోగ్యవరం–కడప జట్లు పోటీపడగా ఆరోగ్యవరం జట్టు గెలుపొందింది. విజయం సాధించిన జట్లను పలువురు అభినందించారు. రోజూ నాలుగు మ్యాచ్‌లు ఉంటాయని నిర్వాహకులు జాన్, న్యాసీ తెలిపారు.

ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

గుడుపల్లె: ద్రవిడ వర్సిటీలో ఐదేళ్లు పూర్తయిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు కోరారు. సోమవారం ద్రవిడ వర్సిటీ ఆవరణలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు వర్సిటీలో సమాన పనికి సమాన వేతనం కల్పించి ఉద్యోగానికి భద్రత కల్పించాలన్నారు. ద్రవిడ వర్సిటీలో ఉద్యోగాల నియామకాలలో అవకతవకలు జరిగినందుకు నిజమైన సీనియారిటీకి అన్యాయం జరిగిందని తెలిపారు. 34 మంది ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ముందే 291 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం జరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ద్రవిడ వర్సిటీ బోధనేతర సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు

పలమనేరు బాలాజీకి రాష్ట్ర సాహిత్య పురస్కారం



పలమనేరు: పలమనేరుకు చెందిన కవి, రచయిత, విమర్శకులు పలమనేరు బాలాజీ రాష్ట్ర సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఆ మేరకు విజయవాడలోని తెలుగు సాహిత్య, సాంస్కృతిక కార్యాలయ డైరెక్టర్ నుంచి ఆయనకు సోమవారం సమాచారం అందింది. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకోనున్నారు. తెలుగు భాషాభివృద్ధికి రెండు దశాబ్దాలుగా చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ పురస్కారం దక్కింది.

ద్రవిడ వర్సిటీలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది నిరసన


మెయిన్ గేటు వద్ద నిరసన తెలియజేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

గుడుపల్లె: తమ సమస్యలు పరిష్కరించాలని ద్రవిడ వర్సిటీలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వర్సిటీ మెయిన్ గేటు వద్ద నిరసన చేపట్టారు. తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, పరిష్కరించే వరకు శాంతియుతంగా నిరసన తెలియజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలిక కిడ్నాప్ కేసులో ఏడాది జైలు

తిరుపతి లీగల్: తిరుమలలో ఆరేళ్ల బాలికను కిడ్నాప్ చేసిన కేసులో తెలంగాణ మహబూబ్‌నగర్ జిల్లా అంతరామ్‌కు చెందిన వడ్డె బాలాస్వామికి ఏడాది జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తిరుపతి రెండో అదనపు జూనియర్ జడ్జి సన్యాసినాయుడు సోమవారం తీర్పు చెప్పారు. అనంతపురం జిల్లా కంగానపల్లి మండలం తుమ్మిచెర్లకు చెందిన యూ.మహాత్మ, అతని కుటుంబ సభ్యులు ఈ ఏడాది జనవరి 28వ తేదీన తిరుమలకు వచ్చారు. మాధవనిలయం సమీపంలోని మూడో అతిథిగృహం, హాల్ నెం.5లో ఓ లాకర్ తీసుకుని అక్కడ వస్తువులు ఉంచారు. శ్రీవారి దర్శనం చేసుకుని రాత్రి లాకర్ వద్ద నిద్రించారు. ఉదయం 6 గంటల సమయంలో లేచి చూడగా అతని కుమార్తె నవ్యశ్రీ కనబడలేదు. విజిలెన్స్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజ్‌ను పరిశీలించగా బాలికను ఒక వ్యక్తి పసుపు దుప్పటిలో చుట్టి తీసుకెళ్లినట్టు గుర్తించారు. తెలంగాణ మేడ్చల్ పోలీసులు నిందితుడు బాలాస్వామిని, బాలికను గుర్తించి తిరుమల పోలీసులకు విషయం తెలిపారు. పోలీసులు అతన్ని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి అతనికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

కూర్నిపల్లెకు జ్వరమొచ్చింది


ఇళ్ల మధ్యనే మురుగు గుంట (ఇన్‌సెట్‌లో) పడకేసిన జ్వరపీడితుడు

- 40 మంది ఆస్పత్రిపాలు
- కలుషితమవుతున్న తాగునీరు
- పట్టించుకోని ఆరోగ్య శాఖ

గంగవరం: మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కూర్నిపల్లెను విషజ్వరాలు కుదిపేస్తున్నాయి. నాలుగు రోజులుగా జ్వరాలతో గ్రామస్తులు ఆస్పత్రికి క్యూ కడుతున్నారు. సోమవారం ఒక్క రోజే 40 మంది ప్రైవేటు ఆస్పత్రులను పాలయ్యారు. బాధితులు శ్రీనివాసులు, చంద్ర, పాండు, సుబ్రమణ్యం, వెంకటేష్, ఆనంద, రవికుమార్, కిరణ్‌కుమార్, బాబు, గీత, సోనియా, లైలా, రంగమ్మ, రాములతో పాటు 30 మంది ఆస్పత్రుల్లో చేరారు. వారికి రక్తపరీక్షలు చేసిన వైద్యులు టైఫాయిడ్, మలేరియా నిర్ధారించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మురుగు నీరు వీధుల్లో నిలుస్తోంది. ట్యాంకు వద్ద పైపులైను లీకేజీ కావడంతో తాగునీరు కలుషితమవుతోందని గ్రామస్తులు చెబుతున్నారు.

అధ్వానంగా పారిశుద్ధ్యం..



మా గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. వారం రోజులుగా జ్వరాలు పీడిస్తున్నా పట్టించుకున్న వారు లేరు. గ్రామంలో మురుగు నీరు వీధులలో ప్రవహిస్తున్నా పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు.
-శ్రీనివాసులు, జ్వర పీడితుడు, కూర్నిపల్లె

తేనెలొలికే తెలుగు.. ఆదరణ ఏది నీకు?

- ప్రాచీన హోదా దక్కినా ఫలితం లేదు
- ఆంగ్ల మాధ్యమం వైపే సర్కార్ చూపు
- తెలుగులో చదివిన వారికి ఉపాధి కరువు
- నేడు తెలుగు భాష దినోత్సవం



చిత్తూరు, సాక్షి : రానురాను తెలుగు భాషకు ఆదరణ తగ్గిపోతోంది. ఆంగ్లభాషను నెత్తికెత్తుకోవడంతో అమ్మభాష కనుమరుగవుతోంది. 52 ఏళ్ల క్రితం అధికార భాషా చట్టం ఆమోదం పొందినా ప్రయోజనం లేకుండా పోతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఉత్తర్వు, నియంత్రణాదేశాల్లో తెలుగు భాషనే వాడాలని ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదు. అధికార భాషా సంఘాలున్నా వీటివైపు కన్నెత్తి చూడడంలేదు. పరాయి భాష మోజులో పడి తెలుగును గాలికొది లేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అ..ఆ.. అమ్మ, నాన్న లాంటి తేనెలొలికే పలుకులు నేటి పాలకులకు నచ్చలేదేమో.. పరాయి భాషపై మోజు పెంచుకున్నారు. ప్రాథమిక స్థాయి నుంచే తెలుగును నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. అంగన్‌వాడీల నుంచే ఆంగ్ల విద్య బోధించాలంటూ ఉత్తర్వులు జారీచేశారు. తెలుగు పరిరక్షణకు ఎన్ని చట్టాలున్నా ఫలితం లేకపోతోంది. భాషాపండితులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది.

మన కళ్లు పొడుచుకుంటున్నాం!

అమ్మ భాషే నేర్వకుంటే ఇతర భాషలు ఒంటబట్టవని శాస్త్రీయ అధ్యయనాల సారాంశం. కళ్లు లాంటి మాతృభాషను కుళ్లబొడుచుకొని పరాయి భాష కళ్లజోళ్లు తగిలించుకుని చంకలెగరేసుకోవడం విడ్డూరంగా ఉందని పలువురు భాషా పండితులు అభిప్రాయపడుతున్నారు.

మూడేళ్లలో తెలుగులో ఫెయిలైన విద్యార్థులు

సంవత్సరం	పరీక్షకు మాజరైన విద్యార్థుల సంఖ్య	ఫెయిలైన వారు
2014	51,116,	1,404
2015	54,906	2,787
2016	52,216	1,253
2017	51,466	811

ప్రభుత్వ చర్యల వల్లే



ప్రభుత్వ చర్యల వల్ల తెలుగు భాష వాడకం తగ్గిపోయింది. అన్ని పురపాలక పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టింది. బలవంతంగా పరాయి భాష విద్యార్థులపై రుద్దుతోంది. మాతృభాషను పరిరక్షించాల్సిన వారే నిర్వీర్యం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు కచ్చితంగా మాతృభాషలో పాఠాలు బోధించాలి. అమ్మ భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. ఉద్యమ స్ఫూర్తితో ముందుకు రావాలి. లేకుంటే తిప్పలు తప్పవు.

– సాకం నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు

తెలుగు అకాడమీ ఎక్కడుందో..



రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలుగు అకాడమీ ఎక్కడుందో ఎవరికీ తెలియదు. వెంటనే దీన్ని పునరుద్ధరించాలి. తెలుగు వాడకం పెంచాలి. కేంద్ర ప్రభుత్వంతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు తప్పితే.. రాష్ట్ర స్థాయిలో వచ్చే ఉత్తర్వులు తప్పకుండా తెలుగులోనే ఉండాలి. కార్పొరేట్ పాఠశాలల మేలు కోసమే పాలకులు తెలుగును చంపేస్తున్నారు. దీన్ని బతికించుకోవాల్సిన అవసరం ఉంది.

- రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి,
కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత, వైఎస్సార్ కడప

దేశభాషలందు తెలుగు లెస్స

తెలుగును రక్షించాలి



ప్రభుత్వం తెలుగు భాషను రక్షించడానికి చర్యలు తీసుకోవాలి. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో లాగా ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి. డిగ్రీ స్థాయి వరకు తెలుగును అన్ని తరగతులకు తప్పనిసరిగా చదివేలా చర్యలు తీసుకోవాలి. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పినట్టు తెలుగును పాలనాభాషగా అమలు చేయాలి.

–ఎన్.భీమన్న,
తెలుగు అధ్యాపకులు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల

రిజర్వేషన్ అమలు చేయాలి



తెలుగు మీడియంలో చదివిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి. కొన్ని ముఖ్యమైన పుస్తకాలను తెలుగు భాషలో అందుబాటులోకి తీసుకురావాలి. మాతృభాషలో చదివినప్పుడే పరిపూర్ణ జ్ఞానం లభిస్తుంది.

– పి.లోకనాథం,
తెలుగు అధ్యాపకులు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల

యూనివర్సిటీక్యాంపస్ : దేశభాషలందు తెలుగులెస్స అని శ్రీకృష్ణదేవరాయలు తెలుగుభాషను అభివర్ణించారు. అటువంటి భాష ఆదరణ కోల్పోతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మరుగున పడిపోతోంది.

ఆరంభ శూరత్వం

తిరుపతిలో 2012 డిసెంబర్ 27 నుంచి 29 వరకు నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. తెలుగు భాష అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించారు. శనివారం కార్యాలయాలకు ఉద్యోగులు సంప్రదాయ దుస్తులతో రావాలని, పాలనా భాషగా తెలుగును నమోదు చేయాలని, కోర్టు తీర్పులు కూడా తెలుగులోనే వెలువరించాలని వివిధ తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలు కొంతకాలం మాత్రమే అమలయ్యాయి. అనంతరం గాలికి వదలి వేశారు.

ఆంగ్లంపైనే మక్కువ

ప్రస్తుతం అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆంగ్లంపైనే మక్కువ చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలల్లో ఆంగ్లభాషను ప్రవేశపెట్టింది. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు బలవంతంగా ఇంగ్లిష్ నేర్పించే ప్రయత్నం చేస్తున్నారు.

వాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో తెలుగు వాడాలి



ప్రస్తుతం ప్రపంచమంతా కమ్యూనికేషన్ రంగంలో ముందంజలో ఉంది. అందరూ వాడే వాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో ఆంగ్లం బదులు తెలుగు తప్పనిసరిగా వాడాలి. తెలుగుపై అభిమానం పెంచుకోవాలి.

-డాక్టర్ కె.లక్ష్మీరాఘవ, విశ్రాంత రీడర్

పరభాష వ్యామోహం తగ్గాలి



ప్రపంచం ధనం చుట్టూనే కాదు.. ఇంగ్లిష్ చుట్టూ కూడా తిరుగుతోంది. కన్నతల్లి వంటి మాతృభాషను చిన్నచూపు చూడడం తగదు. చిన్నారుల్లో మాతృభాష పట్ల మమకారం పెంచడానికి ప్రభుత్వాలు, పాలకులు అన్ని విధాలా కృషి చేయాలి.

-లింగాల యుగంధరాచారి,
మరసం కోశాధికారి, మదనపల్లె

మాతృభాషలో శిక్షణ ఇవ్వాలి

బాల్యం నుంచి మాతృభాషలోని పద్యాలు, శ్లోకాలపై శిక్షణ ఇవ్వాలి. మాతృభాషను స్పష్టంగా ఉచ్చరించాలి. మాతృభాష క్షుణ్ణంగా నేర్పిన వారు ఏ భాషలోనైనా నిష్ణాతులే.

-తోకల సిద్ధయ్య, విశ్రాంత తెలుగు పండితులు


కమ్మనైనది అమ్మ భాష

చిత్తూరు ఎడ్యుకేషన్ : ఐక్యరాజ్య సమితి సాంస్కృతిక విభాగం (యునెస్కో) ప్రకారం ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగు 13వ స్థానంలో ఉంది. దేశంలో హిందీ తర్వాత రెండో అతిపెద్ద భాష తెలుగు. ఇటీవల తెలుగుకు ప్రాచీన భాష హోదా దక్కినా ఫలితం లేకుండా పోతోంది.

భాషా వికాసానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ప్రతి జీవన రంగంలోనూ తెలుగు వాడకం పెరగాలి
- ప్రభుత్వమే కాకుండా ప్రతి తెలుగువారు భాషా వికాసానికి సహకరించాలి
- ఆంగ్ల భాష మాదిరిగా కంప్యూటర్ రంగంలో తెలుగులోనూ సాఫ్ట్‌వేర్ రూపొందించాలి
- రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ సచివాలయం వరకు తెలుగు అమలు జరగాలి
- ప్రాథమిక విద్యను తప్పనిసరిగా మాతృభాషలోనే బోధించే విధంగా ఉత్తర్వులు విడుదల చేయాలి
- ఉద్యోగాల కోసం పెట్టే పోటీ పరీక్షల్లో మాతృభాషకు తగు స్థానాన్ని కల్పించాలి
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తరప్రత్యురాలు తెలుగులో జారీ అయ్యే విధంగా ప్రోత్సహించాలి
- కార్యాలయాల ఎదుట బోర్డులను తెలుగులోనే పెట్టాలి.

అమ్మ భాషను ఆదరించాలి



అమ్మభాషను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. పరాయి భాష మోజులో పడి మాతృభాషను చంపుకోవడం శోచనీయం.

ప్రభాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్,
కవి, చిత్తూరు

మృతభాషగా మార్చొద్దు



మాతృభాషను మృతభాషగా మార్చొద్దు. తెలుగు మాటలను అందరూ బతికించుకోవాలి. ఇది ప్రతి ఇంటి నుంచి మొదలుకావాల్సిన వసరముంది.

- గంటామోహన్,
ఉపాధ్యాయుడు



హాసిని, భవ్యశ్రీ, పుత్తూరు



జీవన్ సాగర్ , తోటపాళెం, చిత్తూరు



కేపీ.జ్యోతి, తిరుపతి



రిషిత, మేలుమాయి, పలమనేరు



ఎ.మునిశ్రీరామ్, తిరుపతి



సంతోషి పరిణిత, తిరుపతి

మా మతం పర్యావరణ హితం

‘సాక్షి’ పిలుపు మేరకు వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా ప్రజలు మట్టి విగ్రహాలే ఎక్కువగా ప్రతిష్టించారు. మా మతం పర్యావరణ హితం అని చాటిచెప్పారు. మట్టి వినాయకుడితో కలిసి సెల్ఫీలు దిగి, వాటిని ‘సాక్షి’కి పంపారు. వీరిలో లక్కీడిప్ ద్వారా ముగ్గరిని ఎంపిక చేసి త్వరలో నగదు బహుమతులు అందించనున్నారు.



ప్రతిమ, విద్యానగర్, తిరుపతి



వైశాలి, శ్యామ్ఈశ్వర్, నగరి



బి.నవదీప్, పలమనేరు



కే.ఇందుమతి, కార్వేటినగరం



అపర్ణ, చిత్తూరు జిల్లా



గంగాధరాచారి, విజయపురం



శైలు, పుత్తూరు



కె.బాలాజీ, పెనుమూరు



బి.చారుమతి, పుత్తూరు



కే.నాగభూషణ్, సోమల



టి.సోని, తుమ్మలగుంట



సులోచనారావ్ ఫ్యామిలీ, తిరుపతి



డి.నందిని, బెంగళూరుచచ్చుగుట్ట



బాలాజీ, తిరుపతి



ఎస్.ఉజ్వల రెడ్డి, చిత్తూరు



వేమూరు సాయిమోనిష్‌రెడ్డి, తిరుపతి



పూజలు చేస్తున్న గిరిసాయికృష్ణ, చిత్తూరు



కె.నవంత్‌రాజు, చిత్తూరు



ఎస్.తేజశ్విన్, మనశ్విన్, వరదయ్యపాళెం



నితీష్‌కుమార్, చిత్తూరు



సరిత, తిరుపతి



సాయిహనీషా, తిరుపతి



మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి **9705347806** నెంబరుకు వాట్సప్ ద్వారా పంపండి. **సాక్షి**.. కేఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి.. ..ఎంపిక చేసిన చిత్రాన్ని **సాక్షి** ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాలనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..

స్వర్ణోత్సవ స్ఫూర్తితో కార్మిక సేవకు పునరంకితం

- 60వేల మంది కార్మికులకు మరింత సంక్షేమం
- నిరంతర పోరాటాలే ఊపిరి
- ఆర్టీసీ ఎన్ఎంయూ 50 సంవత్సరాల ఆత్మీయ సభ
- బహిరంగ సభలో యూనియన్ రాష్ట్ర నేతలు

తిరుపతి అర్బన్: ఆర్టీసీ చరిత్రలో కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్ఎంయూ) 50ఏళ్లు పూర్తిచేసుకున్న తరుణంలో స్వర్ణోత్సవాల స్ఫూర్తితో కార్మిక సేవకు పునరంకితమవుతామని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చల్లా చంద్రయ్య, బి.సురేంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్ఎంయూ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో తిరుపతి సెంట్రల్ బస్టాండు ఆవరణలో సోమవారం ఆత్మీయసభ పేరుతో బహిరంగ సమావేశం నిర్వహించారు. ముందుగా యూనియన్ వ్యవస్థాపకుడు రామ్మోహన్‌రావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యూనియన్ జెండా ఆవిష్కరణ చేపట్టి, భారీ కేక్‌ను కట్ చేసి కార్మికులకు పంచిపెట్టారు. రాష్ట్ర నేతలిద్దరూ మాట్లాడుతూ నిరంతరం పోరాటాలే యూనియన్ నాయకుల ఊపిరిగా కొనసాగుతుండడంతోనే కార్మికులు కూడా నమ్మకంతో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన అనంతరం ఏర్పడిన నవ్యాంధ్రలోని 125 డిపోల్లో కొత్త నాయకత్వం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయించామన్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఆర్టీసీలోని 60 వేల మంది కార్మికులకు రూ.10 ప్రీమియంతో రూ.10 లక్షల బీమా లబ్ధి చేకూరేలా పథకాన్ని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎంప్లాయిస్ యూనియన్ హయాంలో 2013 పీఆర్‌సీ ద్వారా కార్మికులకు రావాల్సిన చివరి ఒక పేమెంట్‌ను తమ మజ్దూర్ యూనియన్ ద్వారా మంజూరు చేయించినట్లు వెల్లడించారు. లోకల్ డిపో కార్యదర్శులు ఎస్ఆర్ బాబు(తిరుమల), కె.జయరామ్(తిరుపతి), కేవీడీ రెడ్డి(అలిపిరి), శివకుమార్(పుత్తూరు), ఎంఎస్ నాయక్(మంగళం), గ్యారేజీ కార్యదర్శులు శ్రీనివాసులు(తిరుపతి), విజయకుమార్(అలిపిరి), మోహన్ (మంగళం), దొరబాబు(పుత్తూరు), శ్రీను(తిరుమల), మహిళా యూనియన్ కార్యదర్శులు లక్ష్మి(అలిపిరి), జయలక్ష్మి(తిరుపతి) పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య

మద్యం తాగిన ఆరుగురికి జైలు

తిరుపతి లీగల్: తిరుమలలో మద్యం తాగిన ఆరుగురికి 8 రోజులు జైలు శిక్ష, రూ.500 చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి రెండో అదనపు జూనియర్ జడ్జి సన్యాసినాయుడు సోమవారం తీర్పునిచ్చారు. ఈనెల 20న రాత్రి తిరుమల ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు తిరుమలలో తనిఖీలు నిర్వహించగా ప్రకాశం జిల్లా అద్దంకి తాలూకా భవానీ సెంటర్‌కు చెందిన కె.మురళీకృష్ణ, బెంగళూరుకు చెందిన బి.విజయకుమార్, తమిళనాడు కాంచీపురానికి చెందిన డి.విజయకుమార్, శ్రీకాకుళం జిల్లా గార్లమండలం అంబలివలసకు చెందిన కె.పాపారావు, తిరుపతి నెహ్రూవీధికి చెందిన కె.అర్జున్‌కుమార్ మద్యం తాగి ఉండడాన్ని గుర్తించారు. మరో కేసులో తిరుమల సమాచార కేంద్రం వద్ద తమిళనాడు వేలూరు జిల్లా ఆంబూరు తాలూకా మేల్‌పల్లిపట్టుకు చెందిన వి.రాజేష్ మద్యం తాగి ఉండడాన్ని ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. ఆరుగురిని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించగా అందరూ మద్యం తాగి ఉన్నట్టు డాక్టర్లు నివేదిక ఇచ్చారు. ఆరుగురిపై కేసులునమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసుల పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ఆరుగురికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

సాక్షి క్లాసిఫైడ్స్



ADMISSIONS

■ ఒకే సం॥లో 10th, Inter, Degree, Y/W/ B.Tech, Dip, M.Tech, B.Ed, M.Ed, M.Phil, Ph.d,UGC University-Authorised. Study Cum Exam Center- SBI- Tirupati, 7671012678. [T-2702]

■ అను (VOC) జూనియర్ కాలేజ్, టాఫే బిల్డింగ్ RGT రోడ్డు, తిరుపతి లో10thపాస్/ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు MPHW(F) నర్సింగ్, MLT, కంప్యూటర్ సైన్స్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫిజియోథెరఫి కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్,9440511697, 0877-2239569. [T-5242]

DISTANCE EDUCATION

■ X or Inter Fail or Pass లేదా 18 సం॥లు నిండిన వారు రాయలసీమ యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Com (Com. Apli), BBM చేసుకొనే ఆఖరి అవకాశం Exams in Jan/Feb R.S.Hari, TPT ✆ 9247335670 [T-412]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4084]

■ **Inter Failed Students Study 3 Yrs** Degree in Hotel Management Practical Oriented Course. Lakhs of Jobs for Spot Admissions. ✆ 88855 47887. Wanted F & B Faculty [B-599087]





FLAT FOR SALE

■ **తిరుపతి** D.R.మహల్ రోడ్డు దగ్గర గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు Block No:6, Flat No.203 Wood Work తో ఉత్తర ముఖంగల 1250 Sft గల త్రిబుల్ బెడ్‌రూం House అమ్మబడును. ✆ 9393620304. [T-77]

■ **తిరుపతి-రేణిగుంట రోడ్డు నందు** R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసిడెన్సీలో 2 & 3 BHK Flats 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332. [T-79]

LAND FOR SALE

■ **చిత్తూరు జిల్లా కుప్పం మండలం వయా రామకుప్పం** ఆరమణి పెంట గ్రామంలో 19,000 బ్రాయిలర్ కోళ్ళఫారం మరియు 15,000 పాత సీమ పెంకులు, లేబర్ రూము, బావి కరెంటుతో సహా 2 ఎకరాలు పైబడిన భూమి అమ్మకమునకు కలదు.08807716086, 08248493716. [T-845530]

PLOT FOR SALE

■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

TOLET

■ **తిరుపతి నుంచి 6 కి.మీ పెరుమాళ్ళపల్లి,** చంద్రగిరి రోడ్డు ఈస్ట్ ఫేసింగ్, 2 బెడ్‌రూం హౌస్, 2 ఇల్లులు బాడుగకు కలదు. బోర్, 24 గం. వాటర్, కార్ పార్కింగ్ కలదు.✆ 9989354084. [T-2274]

■ At Bairagipatteda, Tirupati, 2 BHK @ 7,500/ Month, 1000 Sqft, Godown @ 12,000/ Month, Petty Shop @ 4,000/ Month, Landlord Mobile: 8801521525. [T-97]

ASTROLOGY



■ శ్రీ గురు బృందావన జ్యోతిష్యం. నమ్మండి నమ్మకపోండి ఇది నిజం. యంత్రాలు, మంత్రాలు, తంత్రాలు, మీ ఎటువంటి సమస్యలకైనా 9 రోజులలో పరిష్కారం చేయగలరు. Opp : సబ్ కలెక్టర్ ఆఫీసు, మదనపల్లి. ఫోన్ : 79000 76760. [V- 680259]


BEAUTY CARE



BEAUTICIAN COURSE


■ **తిరుపతిలో** 10th చదివిన యువతులకు బ్యూటీషియన్ కోర్సు నేర్పించబడను. కోర్సు పూర్తి కాగానే జాబ్ సెక్యూరిటీ కలదు. సంప్ర : 8328688757. [T-2276]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■ మెట్ట ప్రాంత సేద్యానికి శక్తివంతంగా పని చేసే కర్షక్ స్మార్ట్ గేర్ వీడర్ (డీజల్ మినీ టిల్లర్) 50% ప్రభుత్వ సబ్సిడీ పై పరిమిత ఫండ్స్ ఉండగానే మీ దగ్గర్లో ఉన్న ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులను వెంటనే సంప్ర: రత్నం ఇంజనీర్స్, RJY. 98491 42903, 98492 25736, 0883-2429161. [R-10438]



HEALTH CARE



WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

MARRIAGE SERVICES



MARRIAGE CONSULTANCY

■ **బలిజ,కమ్మ,రెడ్ల కులస్థులకు, ఇంజనీర్లు,సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్,** NRI, Govt, 1వ, 2వ పెళ్ళి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యారేజ్, తిరుపతి, 7386784550. [T-2652]

TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■ తేది 2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9 కావేరి పుష్కరాలు 3రో. 3,500/- (తమిళనాడు), 18/9 కావేరిపుష్కరాలు5రో. 5,000/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845989]





■ **తిరుపతి నవ్య డిజిటల్స్ నందు పనిచేయుటకు** Photoshop, Premier, After Effects, Multimedia తెలిసిన లేడీస్ కావలెను. సంప్ర:9014488879, 9848088878. [T-863306]

■ **తిరుపతిలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్,** హౌస్ కీపింగ్ స్టాఫ్ మగవారు కావలెను. జీతం:6,000, 6,500, 7,000, Age: 18-45సం.లు.✆ 9032224442. [T-4090]

■ **చిత్తూరు జిల్లా మహల్** BSA హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సులు కావలెను. అనుభవము కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 9440449625 [T-2981]

■ **ప్రముఖ మెడికల్ డిస్ట్రిబ్యూటర్ నందు** పనిచేయుటకు బాయ్స్ కావలెను.సంప్రదించండి: సాయి పవిత్ర మెడికల్స్, పెద్ద కాపువీధి, తిరుపతి,సెల్:93920 52555. [T-2275]

■ Wanted Teachers for Primary Maths, Hindi, Social & Higher English. వాచ్‌మెన్, ఆడ వంట మనిషి కావలెను, తిరుపతి, ✆ 82474 57565. [T-430]

■ Men for Medical shop in tirumala Exepericenc 2 years.Salary: 7500 with food, Contact Cell: 9966751288 [C-860770]

■ **విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్** ల్యాబ్‌కు చిత్తూరుటౌన్, తిరుపతిలలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-588]

■ **A well reputed educational group** require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]

■ **ప్రముఖ రియల్ ఎస్టేట్స్ నందు** పనిచేయుటకు Tallyలో అనుభవం కల్గిన అకౌంటెంట్ కావలెను. & మార్కెటింగ్ చేయుటకు Sr. మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. ✆ 95810 24968. [T-2271]

■ SSC/Inter **చదివిన అభ్యర్థులకు** కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ ద్వారా & డిగ్రీ/B.Tech వాళ్ళకు ప్రైవేట్ బ్యాంకులలో ఉద్యోగాలు కలవు.S:SSC to Inter (10,000),డిగ్రీ/ B.Tech (20,000 to 25,000). ✆ 9000180616. [T-2686]

■ **తిరుపతి, బైరాగిపట్టెడ** (ఆర్చ్ రోడ్డు) బ్యూటీపార్లర్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్ (స్త్రీలు)కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 9553454335 [T-2277]

■ **తిరుపతి నగరంలోని** Fitness Institute లో పనిచేయుటకు Receptionist, Yoga Teacher మరియు Hostel లో పనిచేయుటకు హాస్టల్ వార్డన్, కుక్ కావలెను. స్త్రీలకు మాత్రమే. 9515686264 [T-2709]

■ Wanted Female Receptionist for Astrology Center with Inter Qualification, with Computer Knowledge at Tiruchanur, Attractive Salary, 8121321713 (Direct) [T-2285]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హాకీ.. దక్షిణాది పుట్టిల్లు మదనపల్లె

- బీటీ కాలేజీ విద్యార్థులకు హాకీ నేర్పించిన ధ్యాన్‌చంద్
- 16 ఏళ్లుగా ఉచిత శిక్షణ

హాకీ పేరు వినగానే మొదట గుర్తుకు వచ్చేది మదనపల్లె. దేశ, విదేశాల్లోనే హాకీకి ఖ్యాతి తెచ్చిన ఘనత మదనపల్లె క్రీడాకారులకు ఉంది. హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ ఆ క్రీడను దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా మదనపల్లెలో పరిచయం చేశారు. ఆగస్టు 29న ప్రపంచ క్రీడాదినోత్సవం పురస్కరించుకుని హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్‌కు మదనపల్లెతో ఉన్న అవినాభావ సంబంధంపై ప్రత్యేక కథనం.



మదనపల్లెలో హాకీ సాధన చేస్తున్న క్రీడాకారులు

మదనపల్లె సిటీ:

దక్షిణ భారత దేశంలో తొలిసారిగా హాకీ క్రీడను మదనపల్లె విద్యార్థులు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ వద్ద శిక్షణ పొందిన ఘనత దక్కించుకున్నారు. అందుకే మదనపల్లె దక్షిణాదిన హాకీ పుట్టిల్లుగా పేరుపొందింది. పట్టణంలోని బీటీ కాలేజీ ఉద్యమ చరిత్ర తెలుసుకున్న హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ ఈ కళాశాలలో కొద్ది రోజుల పాటు బస చేశారు. అప్పుడు కాలేజీ విద్యార్థులకు హాకీ మైదానం(చినరాజదాస స్టేడియం) లో మొట్టమొదటి సారిగా హాకీ క్రీడను నేర్పించారు. నెల రోజుల పాటు ఇక్కడే మకాం వేసి, ఇక్కడి క్రీడాకారులకు క్రీడలోని మెళుకువలు నేర్పించారు. అప్పటి నుంచి మదనపల్లె హాకీ క్రీడాకారులకు పుట్టినిల్లుగా మారింది. హాకీ స్టేడియంలో బీటీ కాలేజీ మొదటి ప్రిన్సిపల్ జ్ఞాపకార్థం త్రిలోకికర్ హాకీ గోల్డ్ కప్ పేరిట ప్రతి ఏటా పోటీలు నిర్వహిస్తున్నారు. అప్పట్లో ఇండియా హాకీ కెప్టెన్ ముఖేష్ ఆంధ్రజట్టు తరపున ఆడారు. ఎందరో క్రీడాకారులు ఈ మైదానంలో హాకీని ఆడిన ఘనత దక్కింది. మదనపల్లెలో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఎంతో మంది హాకీ క్రీడాకారులు పాల్గొని, పేరు, ప్రఖ్యాతులు తెచ్చారు.

ఉచిత హాకీ శిబిరం

ప్రతి ఏడాది వేసవిలో ఇక్కడ ఉచిత హాకీ శిబిరం నిర్వహిస్తున్నారు. దాదాపు 16 ఏళ్లుగా శిబిరం నిర్వహిస్తున్నారు. నెల రోజుల పాటు హాకీలో మెళకువలు నేర్పిస్తున్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. ది హాకీ అసోసియేషన్ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎల్‌జీ గిరిరావు, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, నౌషాద్ ప్రత్యేక చొరవ తీసుకుని నేర్పిస్తున్నారు. వీరు చేస్తున్న కృషిని పలువురు క్రీడాభిమానులు అభినందిస్తున్నారు. దీంతోనే మదనపల్లెలో ఉత్తమ క్రీడాకారులకు కొదవ లేకుంది.

క్రీడాకారులకు ప్రోత్సాహం



క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి వేసవిలో నెల రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి, హాకీలో మెళకువలు నేర్పిస్తున్నాం. ఎంతో మంది విద్యార్థులు హాకీలో శిక్షణ పొంది ఉన్నత స్థాయికి చేరుకున్నారు.

-ప్రసాద్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్, మదనపల్లె

బ్లాక్‌మెయిల్ చేసి గెలిచారు

- వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి



గాయత్రీదేవి

చిత్తూరు కార్పొరేషన్ : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ నేతలు ఓటర్లను బ్లాక్‌మెయిల్ చేసి గెలిచారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ పరిస్థితి ఉండదని వైఎస్సార్ సీపీ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి అన్నారు. ఒక నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికకు దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పదిమంది మంత్రులు ప్రచారం చేశారన్నారు. సాధారణంగా ఉప ఎన్నికలప్పుడు పాలకవర్గం గెలవడం సహజమన్నారు. టీడీపీకు ఓటు వేయకపోతే పింఛన్, రేషన్, సంక్షేమ పథకాలను నిలిపివేస్తామని బ్లాక్‌మెయిల్ చేసి గెలిచారన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రూ.కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నంద్యాలపై ఉన్న ప్రేమ అలాగే కొనసాగించాలని, ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండ పాటించాలన్నారు. ఈ గెలుపు ఇలాగే కొనసాగుతుంది అనుకుంటే ప్రభుత్వ మూర్ఖత్వమే అవుతుందన్నారు. పోలీసుల అండతో పాలకవర్గం ఎన్ని బెదిరింపులకు దిగినా వైఎస్సార్ సీపీ మీద అభిమానంతో అధిక సంఖ్యలో ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

మాదిరెడ్డిపల్లె ఉపాధ్యాయుడికి జాతీయ పురస్కారం



గిరిబాబు

యాదమరి: మండలంలోని మాదిరెడ్డిపల్లె పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు గిరిబాబుకు శ్రీ కృష్ణదేవరాయ జాతీయ సాహితీ పురస్కారం లభించింది. తెలుగు సాహిత్యంపై విశేష పరిశోధనలు చేస్తూ మాతృభాషాభివృద్ధి, తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేసినందున ఆయనకు ఈ పురస్కారం అందజేస్తున్నట్లు లలిత కళాసాగర్ సాహితీ సంస్థ వ్యవస్థాపకుడు మర్రిపూడి దేవేంద్రరావు తెలిపారు. మంగళవారం చిత్తూరులోని రేణుక కల్యాణ మండపంలో జరిగే మాతృభాషాదినోత్సవం కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌లో జిల్లాకు రెండో స్థానం



మాట్లాడుతున్న విజయగౌరి

చిత్తూరు అర్బన్: ఎంఆర్ టీకాలు వేయడంలో రాష్ట్ర స్థాయిలో చిత్తూరు జిల్లా రెండో స్థానంలో ఉందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయగౌరి తెలిపారు. సోమవారం డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో నోడల్ ఆఫీసర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ విజయగౌరి మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు సెప్టెంబర్ 8వ తేదీ వరకు గడువు ఉందని, ప్రతి ఒక ఆరోగ్య కార్యకర్త ఇంటింటికీ తిరిగి ఇంకా టీకాలు వేసుకోని వారిని గుర్తించి, టీకాలు వేయించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చైల్డ్ , మదర్ రిజిస్ట్రేషన్లను తప్పక చేయించాలన్నారు. అలాగే హైరిస్క్ కేసులుంటే వారి పూర్తి వివరాలను అందుకు సంబంధించిన లైన్ లిస్ట్‌ను తయారు చేయాలన్నారు. ఎలిజిబుల్ కపుల్ (ఈసీ)లను సర్వే చేసి, ఈ నెలాఖరులోగా కార్యాలయానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు నిర్మలమ్మ, శాంతమ్మ, రామమోహన్, సుదర్శన్, రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు హౌసింగ్ ఉద్యోగుల తొలగింపు

చిత్తూరు సాక్షి: పనితీరులో నిర్లక్ష్యం, లక్ష్యాలను పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శించిన గృహ నిర్మాణ శాఖ ఉద్యోగులు ఇద్దరిని తొలగిస్తూ కలెక్టర్ ప్రద్యుమ్న సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బి.కొత్తకోట మండలంలో ఫీల్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జె.అనూష, గుడుపల్లె మండలంలో ఫీల్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సి.కృష్ణకుమార్‌లను విధుల నుంచి తొలగించారు. వీరు గృహ నిర్మాణ శాఖలో తాత్కాలిక ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్నారు. వీరి పనితీరు బాగా లేకపోవడంతో కలెక్టర్ వారిద్దరినీ వెంటనే విధుల నుంచి తొలగించాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు.

అభివృద్ధిని చూసి ఓటు వేశారు

మంత్రి అమర్‌నాథరెడ్డి

చిత్తూరు రూరల్: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి, నంద్యాల ప్రజలు టీడీపీకి ఓటు వేశారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథరెడ్డి అన్నారు. ఆయన సోమవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ గెలవడానికి ముఖ్య కారణం అభివృద్ధే అన్నారు. ఇందుకు కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరూ కష్టపడి చేశారని చెప్పారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, ఎమ్మెల్యే సత్యప్రభ, టీడీపీ నాయకులు సురేంద్రకుమార్, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహ నిర్వాహకుల అరెస్టు

తిరుపతిక్రైం: మహిళలతో వ్యభిచారం చేయిస్తున్న 9 మందిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఈస్ట్ సబ్ డివిజినల్ డీఎస్పీ మునిరామయ్య కథనం మేరకు.. తిరుపతిలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పలు లాడ్జీల నిర్వాహకులు ముఠాగా ఏర్పడి కొంతకాలంగా మహిళలతో వ్యభిచారం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి పే ద మహిళలు, యువతులకు డబ్బు ఆశ చూపి వ్య భిచార కూపంలోకి దించుతున్నారు. దీనిపై సమాచారం రావడంతో పోలీసులు దాడులు చేశారు. ఈ క్రమంలో సాయి అమృత లాడ్జి యజమాని శ్రీని వాసులు సహా 8 మందిని అరెస్టు చేశారు. మరో ముగ్గురు లాడ్జీ యజమానులు పరారైనట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక నగరంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని డీఎస్పీ తెలిపారు. ఇప్పటికే పలు లాడ్జీలపై నిఘా ఉంచామన్నారు. త్వరలోనే వాటిపై కూడా దాడులు చేస్తామని హెచ్చరించారు. వ్యభిచార గృహ నిర్వాహకుల అరెస్టులో ఈస్ట్‌సీఐ రాంకిశోర్ ఎంతగానో కృషి చేశారన్నారు.

సారా తయారీ అరికట్టండి

చిత్తూరు అర్బన్: పాలసముద్రం మండలంలోని మిట్టకండ్రిగ, బలిజకండ్రిగ ప్రాంతాల్లో సారా విక్రయాలు, తయారీని అరికట్టాలని పలువురు కోరారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రాజశేఖర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె నుంచి ప్రభాకర్ అనే వ్యక్తి మాట్లాడుతూ తన తండ్రి వత్సలాంనాయక్‌కు మతిస్థిమితం లేదని, వారం క్రితం ఆయనతో కలిసి రైలులో తిరుమలకు వెళుతుంటే పాకాలలో తప్పిపోయి, పొరపాటున కేరళ ఎక్స్‌ప్రెస్ ఎక్కి వెళ్లిపోయారన్నారు. దీనిపై విచారిస్తే కేరళ పోలీసులు తన తండ్రిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అందిందన్నారు. తన తండ్రిని తమకు అప్పగించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎస్పీ రాజశేఖర్‌బాబు వెంటనే కేరళ పోలీసులతో ఫోన్ చేసి మాట్లాడి.. వృద్ధుడికి మతి స్థిమితం లేదని చెప్పగా, వైద్య ధృవీకరణ పత్రాలు తీసుకొస్తే పంపి వేస్తామని అక్కడి పోలీసులు తెలిపారు. పోలీసు గ్రీవెన్స్‌డేకు 15 ఫిర్యాదులు అందాయి. వీటిల్లో భూ తగాదాలు, సివిల్ కేసులు, కుటుంబ కలహాలు ఉన్నాయి. ఇక డయల్ యువర్ ఆఫీసర్‌కు 5 ఫిర్యాదులు అందాయి. వీటిల్లో పోలీసులకు మెడికల్ రీఎంబర్సుమెంట్ మంజూరులో జాప్యం జరుగుతోందని, పదోన్నతులకు సంబంధించి సీనియారిటీ జాబితా విడుదల చేయాలని కోరారు. వచ్చిన ఫిర్యాదులపై విచారించి నివేదిక ఇవ్వాలని ఎస్పీ, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాధిక, చిత్తూరు డీఎస్పీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ఫోన్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రాజశేఖర్‌బాబు

పిల్లలు చూడలేదని...!

వయసులో ఉన్నంత వరకు కుటుంబం కోసం పాకులాడాడు. బిడ్డలకు అంతో ఇంతో సంపాదిం చి పెట్టాడు. వృద్ధాప్యంలో ఆసరాగా ఉండాల్సిన పిల్లలు ఆయన్ని తరిమేశారు. తన బాధను కలెక్టర్‌కు చెప్పుకోవాలని కలెక్టరేట్‌కు వచ్చాడు. బాధను చెప్పకోకుండానే కన్నుమూశాడు.



కలెక్టరేట్ వద్ద మృతి చెందిన రమణప్ప

చిత్తూరు : న్యాయం చేయాలని కలెక్టరేట్‌కు వచ్చిన ఓ వృద్ధుడు అధికారులకు తన బాధను చెప్పుకోకుండానే అశువులు బాశాడు. గంగవరం మండలం ఉలిగుండు గ్రామానికి చెందిన రమణప్ప (68)ని కుటుంబ సభ్యులు ఇంటి నుంచి తరిమేశారు. దీంతో మనస్తాపం చెంది ఆయన తన సమస్యను కలెక్టర్ దృష్టికి తెచ్చేందుకు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చాడు. చెట్టు కింద కూర్చొని సేద దీరుతూ కుప్పకూలిపోయాడు. అక్కడున్న వారు వెంటనే 108కు సమాచారమిచ్చారు. 108 సిబ్బంది పరీక్షించి అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమస్య పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన తీరా సమస్య చెప్పకుండానే మృతిచెందడంపై స్థానికులు కన్నీటిపర్యంతమయ్యారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రెవెన్యూ సంఘం నాయకులు

చిత్తూరు అర్బన్: నాగలాపురం ఎస్ఐ.. స్థానిక తహసీల్దార్ పై పెట్టిన అక్రమ కేసుకు నిరసనగా సోమవారం జిల్లా రెవెన్యూ సంఘం నాయకులు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయసింహారెడ్డి మాట్లాడుతూ నాగలాపురం ఎస్ఐపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరామని కానీ ఎలాంటి చర్య తీసుకోనందున రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం భోజన విరామ సమయంలో నిరసన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఎస్ఐ చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నరసింహులునాయుడు, జిల్లా కార్యదర్శి అమరనాథ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభ



ప్రతిభ చాటిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

చిత్తూరు ఎడ్యుకేషన్: నగరంలోని గంగనపల్లె క్యాంఫర్డ్ పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ చాంపియన్ పోటీలో ప్రతిభను చాటినట్లు ఆ పాఠశాల నిర్వాహకులు సీఆర్.మహేష్, డైరెక్టర్ మేధిని తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని ఉప్పుగుండూరులో ఈనెల 26,27 తేదీల్లో పోటీలు జరిగాయన్నారు. ఆ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పూజిత, లిఖిత, భవానీ ప్రథమస్థానంలో, నితిన్, కృష్ణకాంత్, సుదీప్, మనోజ్‌లు ప్రతిభ చాటారని తెలిపారు. వీరు సెప్టెంబర్‌లో ఒడిషాలో జరగనున్న జాతీయ స్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలకు హాజరవుతారని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించి భారీగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు లోకనాథం, శ్వేతాకృష్ణ, కో–ఆర్డినేటర్లు బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలతోనే ఉద్యోగాలు సాధ్యం

చిత్తూరు ఎడ్యుకేషన్: ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని సీతమ్స్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం ఆ కళాశాలలో రెండవ, మూడవ సంవత్సరాల మెకానికల్ విభాగం విద్యార్థులకు 8 రోజుల పాటు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెకానికల్ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగాలు, మెకానికల్ కంపోనెంట్స్, విశ్లేషణలు ఎలా తయారు చేయాలో అవగాహన చేసుకోవాలని సూచించారు. వర్క్‌షాప్ రిసోర్స్‌పర్సన్ రాజమహేంద్ర, మెకానికల్ విభాగం హెచ్‌ఓడీ రాజేష్, వైస్ ప్రిన్సిపల్ మైనుద్దీన్ సుల్తాన్ పాల్గొన్నారు.

జీతాలను విడుదల చేయాలి

సాక్షి, చిత్తూరు: చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి రావాల్సిన ఆరునెలల వేతనాన్ని వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు నాగరాజన్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత 15, 20 సంవత్సరాలుగా చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి ఆరునెలలుగా జీతాలివ్వకపోవడం దారుణమన్నారు. జీతాలు అడిగితే ప్రభుత్వం, అపోలో సంస్థ ఒకరి పై ఒకరు నెపం వేసుకుంటున్నారని ఆరోపించారు.

పారిశుద్ధ్య నిర్వహణకు యాప్

- కాలువల స్థితిగతులపై ఎప్పటికప్పుడు ఆరా
- జిల్లాలో సర్వే ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శులు
- ప్రజల సూచనల కోసం కాల్ సెంటర్



చిత్తూరు: కాలువల్లో పూడిక తీస్తున్న సిబ్బంది

చిత్తూరు రూరల్: గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందా..? ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయా..? పూడికల కారణంగా కాలువల్లో నీరు నిల్వ ఉంటోందా..? రోడ్లపై మురుగు పొరుకుపోయి భరించలేని దుర్వాసన వెదజల్లుతోందా..? అయినా అధికారులు పట్టించుకోవడం లేదా...? ఇక నుంచి ఈ సమస్యపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే పారిశుద్ధ్య నిర్వాహణను ఆన్‌లైన్‌లో పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించింది. దీనిద్వారా గ్రామాల్లో వ్యాధుల ఉధృతికి ప్రధాన కారణమైన మురుగు కాలువలపై పంచాయతీలోని కార్యదర్శులు పలు చిత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. వీటిని ప్రభుత్వ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించనున్నారు. సీఎం డ్యాష్ బోర్డు తరహాలో పంచాయతీరాజ్ శాఖ నిర్వాహిస్తున్న ఈ డ్యాష్ బోర్డును అనుసంధానం చేస్తారు. దీంతో గ్రామంలో ఎన్ని కిలో మీటర్ల మేరకు కాలువలు ఉన్నాయి. వాటి తాజా పరిస్థితి. పూడిక తీశారా? లేదా? అనే విషయాలను ఆన్‌లైన్ ద్వారా వెంటనే తెలుసుకునే సౌలభ్యం కలుగుతుంది.

సర్వే ఇలా..

పంచాయతీ రాజ్ రూపొందించిన యాప్ ద్వారా కార్యదర్శులు గ్రామస్థాయిలో సర్వే ప్రారంభించారు. ట్యాబ్, స్మార్ట్ ఫోన్ ద్వారా లాగిన్ అవ్వడం, కాలువల చిత్రాలను తీసి పూర్తి వివరాలను నమోదు చేస్తున్నారు. మురుగు కాలువలను మూడు రకాలుగా విభజించి పక్కాగా సర్వే నిర్వహిస్తున్నారు. కచ్చ, పక్క, భూగర్భ కాలువల వారీగా వివరాలు సేకరిస్తున్నారు. కాలువ ఉన్న పేరు. అది ఏ బ్లాక్, ఏ గ్రామంలో ఉంది. అనే వివరాలు సర్వేలో సేకరిస్తారు. కాలువ పొడవు, వెడల్పులు, కాలువ రకం,(కచ్చ, పక్క, భూగ) యాప్‌లో నమోదు చేస్తున్నారు. కాలువ తాజా పరిస్థితి పూడిక తీశారా.? లేదా..? అనే విషయాలను పొందుపరుస్తున్నారు. అలాగే కాలువలకు జియోట్యాగింగ్ చేయాల్సి ఉంది.

ప్రయోజనాలు..

మురుగు కాలువల తాజా స్థితిగతులు ఉన్నతాధికారులకు తెలుస్తాయి. సంబంధిత గ్రామంలో కాలువలు ఎన్ని కిలో మీటర్లలో ఉన్నాయి. కొత్తగా ఎన్ని మీటర్లు నిర్మించాలనే విషయంపై స్పష్టత వస్తోంది. కాలువలు పూడిక, పరిశుభ్రంగా ఉన్నాయా అనే విషయాలను ఉన్నతాధికారులు క్షణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉంటుంది.



యాప్ నమూనా చిత్రం

కాల్ సెంటర్ వివరాలు..

మురుగు కాలువలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సన్నహాలు చేస్తోంది. ఇప్పటికే కార్యదర్శులు సర్వేను వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. ఈ విధానం ద్వారా ప్రజలు తమ సమస్యలను చరవాణి ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

సర్వేను పూర్తి చేస్తున్నాం..



పారిశుద్ధ్య నిర్వహణ, వ్యాధుల నిర్మూలకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. వారి ఆదేశాల మేరకు సర్వే పనులను వేగవంతం చేస్తున్నాం. కాలువలను గుర్తించి శుభ్రం చేస్తున్నాం. దీనిపై పంచాయతీ కార్యదర్శులకు సూచనలు, సలహాలు ఇస్తున్నాం.

–శ్రీనివాసన్, ఎంపీడీఓ

రుపే కార్డుల జాడేదీ..?

కార్డులందక వెలుగు సంఘాల సభ్యుల నిరీక్షణ





రుపేకార్డు, మహిళా సంఘాల సభ్యులకు రుపేకార్డులు ఇస్తున్న అధికారులు (ఫైల్‌ఫోటో)

గుడిపాల: కేంద్రప్రభుత్వం పెద్దనోట్లను గత ఏడాది నవంబర్ 8వ తేదీన రద్దు చేసింది. నేటికి పదినెలలు గడుస్తున్నా చాలామందికి రుపే కార్డులు అందలేదు. అధికారులు మాత్రం మండల కేంద్రంలో, పంచాయతీల్లో సమావేశాలు నిర్వహించి రూపేకార్డులను తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. అయితే రూపేకార్డులు ఇచ్చిన దాఖలాలు లేవు. మండలాల్లో షాపులు నిర్వహించే వారు కూడా స్వైపింగ్ యంత్రాలు తీసుకోవాలన్నారు. అవికూడా ఎక్కడా కనిపించ లేదు. రేషన్‌షాపుల్లో నగదు రహితం అన్నారు. అన్నిషాపుల్లోనూ నగదు ఇచ్చి రేషన్‌ను కొనుక్కొంటున్నారు.

70 శాతం మందికి రుపేకార్డులు లేవు

డ్వాక్రా సంఘాలు భవిష్యత్‌లో జరిపేలు ఆర్థికలావాదేవీలన్నీ రుపేకార్డులతోనే నిర్వహించాలని గ్రామీణాభివృద్ధి శాఖ చెబుతుంది. అయితే వీరిలో 20శాతం మందికి కుడా రుపేకార్డులు లేవు. చాలామందికి రుపేకార్డులపై అవగాహన కల్పించ లేదు. గుడిపాల మండలంలో 815గ్రూపులకు గాను 8015 మంది సభ్యులున్నారు. వీరిలో 1,000 మందికి మాత్రమే రూపేకార్డులు ఉన్నాయి. మిగిలిన వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. ఇకనైనా అధికారులు స్పందించి ప్రతి ఒక్కమహిళా సభ్యురాలికి రుపేకార్డులు ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

ఇంతవరకు రుపేకార్డు ఇవ్వలేదు:

నేను డ్వాక్రా సంఘంలో చేరి పదిసంవత్సరాలు కావొస్తోంది. బ్యాంకుకు వెళ్లి నగదును విత్‌డ్రా చేసుకుంటున్నానే తప్ప ఎటువంటి కార్డులు ఇవ్వలేదు. రుపే కార్డు ఎలా ఉంటుందో కూడా నాకు తెలియదు. అధికారులు కూడా ఇంతవరకు కార్డుల గురించి చెప్పలేదు. – లాస్య(స్వయంసహాయక సభ్యురాలు)

కార్డులు కావాలని దరఖాస్తు చేయడం లేదు

సంఘాల్లోని సభ్యులు రుపేకార్డులు కావాలని ముందుకు రావడం లేదు. సంఘాల్లోని ఆర్థికలావాదేవీలన్నీ బ్యాంకు ఖాతాల ద్వారానే చేయిస్తున్నాం. అడిగిన వారికి రుపేకార్డు కోసం దరఖాస్తు చేయిస్తున్నాం. చాలా మంది రుపేకార్డుల కోసం ముందుకురావడం లేదు. మేం కార్డులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. –ప్రసాద్(ఏపీఎం, వెలుగు)

విద్యార్థులకు ఏపీఎస్‌డీసీ శిక్షణ

చిత్తూరు ఎడ్యుకేషన్: విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్యాలు ముఖ్యమని రాష్ట్ర నైపుణ్య శిక్షణ సంస్థ ప్రతినిధి హారిక అన్నారు. నగరంలోని మురుగానిపల్లెలో ఉన్న విజ్ఞాన సుధ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం ఏపీఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఉద్యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల చైర్మన్ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానం పెంచుకోవడం ద్వారా వ్యక్తిగత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ లోకనాథం, కో– ఆర్డినేటర్ జగదీష్, ప్రిన్సిపల్ జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర — తెలుగు/తమిళం

విజయలక్ష్మి	– నేనే రాజు నేనే మంత్రి
శ్రీగురునాథ	– ఫిదా
రాఘవ	– లై
దేవి	– ఆనబెల్ క్రియేషన్
చాణుక్య	– ఆనందోబ్రహ్మ
ఎంఎస్ఆర్	– జయ జానకి నాయక
ఆనంద	– భైరవ (త)
వెంకటేశ్వర	– పోదువాగ యన్ మనసు తంగం (త)

సాక్షి
చిత్తూరు | మంగళవారం | ఆగస్టు | 29 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ 264 Assistant & Assistant Manager Posts at LIC HFL
→ IBPS RRBs Officers & Assistants Online Practice Tests
→ AU: B.Sc. II Semester (CBCS) May 2017 Exam Results

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(**integrated circuit**) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (**Optical fiberes**) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు 2) నలుపు
    3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(**Diode**) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?



    1) క్రిట్రాన్ 2) MOSFET
    3) ఘనస్థితి రిలే 4) సొలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్ 2) కార్బన్
    3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము 2) కార్బన్
    3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యూలోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నౌలీ సిద్ధాతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు 2) తెలుపు
    3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Real Numbers

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$.

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..

Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these



BANK
POs, Clerks
Special
Reasoning

3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్యైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన ‘క్వ వార్’ ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



శిఖరదర్శనాలు అద్భుతం



శిఖరదర్శనం చేసుకుంటున్న మాలశ్రీ

శ్రీకాళహస్తి: ముక్కంటీశుని క్షేత్రంలో స్వామి, అమ్మవార్లతోపాటు భక్తకన్నప్ప శిఖరదర్శనాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని సినీనటి మాలశ్రీ అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సోమవారం ఆమె కుటుంబసభ్యులతో కలిసి విచ్చేశారు. వారికి ఆలయాధికారులు స్వాగతం పలికారు. ముందుగా రుద్రాభిషేకం పూజలు చేయించుకున్నారు. తర్వాత స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి వద్ద వేదపండితుల నుంచి ఆశీర్వాదం పొందారు.

ముగిసిన శతచండీ యాగం



పూర్ణాహుతి నిర్వహిస్తున్న శివానందలహరి స్వామీజీ

తిరుచానూరు : లోకకల్యాణార్థం ఈ నెల 23 నుంచి తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో చేపట్టిన శతచండీ యాగం సోమవారం పూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. ఉదయం యాగమండపంలో కొలువుదీరిన శ్రీఅన్నపూర్ణేశ్వరి అమ్మవారికి, లక్ష్మీసమేత శ్రీనివాసునికి అభిషేక పూజలు నిర్వహించారు. ప్రధాన రుత్వికులు మైలవరపు విజయ్‌కుమార్‌శర్మ, మైలవరపు ప్రతాప్‌కుమార్‌శర్మ నేతృత్వంలో చండీయాగ పూజలు జరిపించారు. మధ్యాహ్నం 12.30గంటల ప్రాంతంలో పట్టువస్త్రాలు, సుగంధ పరిమళ ద్రవ్యాలను హోమ గుండంలోని అగ్నికి సమర్పించడం(పూర్ణాహుతి)తో శతచండీ యాగం ముగిసింది. అనంతరం కల్యాణోత్సవం జరిపించారు. శివానంద లహరి స్వామీజీ మాట్లాడుతూ మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి ముగ్గురమ్మల శక్తుల కలయిక అయిన త్రిమూర్తాత్మిక శక్తి స్వరూపిణి చండీ పరాదేవతను ఆరాధించడం వల్ల మంచి జరుగుతుందన్నారు. త్వరలోనే కర్నూలు జిల్లాలోని కొలను భారతి క్షేత్రంలో వెలసిన శ్రీసరస్వతి అమ్మవారి చెంత కూడా యాగాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, డాక్టర్ సుధారాణి, కృష్ణ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్ర, శిల్పారామం ఏవో కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

మూషికం.. మంగళరూపం

- వైభవంగా మూషిక వాహన సేవ
- చందనాలంకరణలో వరసిద్ధుని దివ్య రూపం
- చూసి తరించిన భక్తజనం

కాణిపాకం: బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన సోమవారం రాత్రి వరసిద్ధి వినాయకుడు మూషిక వాహనంపై కొలువదీరి, సిద్ధి, బుద్ధి సమేతంగా విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. మూషికాసురిడిని వధించి అతని కోరిక మేరకు మూషికాన్నే తన వాహనంగా చేసుకొని భక్తులకు స్వామి వారు దర్శనమిచ్చినట్లు పురాణాలు ఘోషిస్తున్నాయి. మనిషిలోని గర్వానికి మూషికాసురుడు ప్రతిభింభం. అలాంటి గర్వాన్ని పోగొట్టేందుకు ప్రతి భక్తుడూ మూషిక వాహన సేవను వీక్షించాలని ప్రతీతి. ఈ ఉత్సవానికి కాణిపాకం, తిరువణంపల్లె, అగరంపల్లి, పట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చిన్నకాంపల్లెకు చెందిన విశ్వకర్మ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం స్వామి వారి మూల విగ్రహానికి సంప్రదాయ బద్ధంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల నడుమ ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. రాత్రి సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారు మూషిక వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో విహరించారు. కార్యక్రమంలో ఈఓ పూర్ణచంద్రారావు, అసిస్టెంట్ కమీషనర్ హెచ్‌డీ వెంకటేష్, ఏఈఓలు కేశవరావు, రవీంద్ర బాబు, సూపరింటెండెంట్ స్వాములు, ఇన్‌స్పెక్టర్లు రమేష్ బాబు, మల్లికార్జున, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఉత్సవ వాహనం వద్దకు దేవేరులను తీసుకు వస్తున్న ఉభయదారులు

అపురూపం..చందనాలంకారం

మూషిక వాహనసేవ సందర్భంగా నాలుగు గ్రామాల విశ్వకర్మ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చదనంతో ప్రత్యేకంగా స్వామివారిని అలంకరించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

అష్ట దిక్పాలకులకు నైవేద్య పూజలు



టింగ్..ట్రింగ్ పిలాయరప్ప అంటూ పల్లకీ ఊరేగింపు

బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాక పురవీధుల్లో స్వామివారు ఉత్సవ మూర్తులును 20 రోజుల పాటు పలు వాహనాలపై ఊరేగిస్తారు. గ్రామంలో స్వామి వారి ఊరేగింపు జరిగే మాడ వీధుల్లో అష్టదిక్పాలకులను ఏర్పాటు చేయడం ఆనవాయితీ. రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వాటికి బలిహారణ చేస్తారు. ఇందుకోసం స్వామి వారి త్రిశూలంతో పల్లకిపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు ట్రింగ్...ట్రింగ్. పిలాయరప్ప అనిపిలుస్తారు.

గణపయ్యకు శివయ్య పట్టువస్త్రాలు



పట్టు వస్త్రాలు తీసుకు వస్తున్న శ్రీకాళహస్తి అధికార బృందం

వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి వాయులింగేశ్వర స్వామి వారి సారెతోపాటు పట్టువస్త్రాలను ఆలయ చైర్మన్ గురవయ్య నాయుడు, ఈఓ భ్రమరాంబ తీసుకువచ్చారు. ప్రతి ఏడాదీ మూషిక వాహనం సందర్భంగా శ్రీకాళహస్తి నుంచి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా కాణిపాకం దేవస్థాన ఈఓ పి.పూర్ణచంద్రరావు రాజగోపురం వద్ద వారికి మేళతాళాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవర్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

శ్రీవారిని దర్శించుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి



కుటుంబ సభ్యులతో జస్టిస్ రోహిణి



ఆలయం వద్ద లగడపాటి రాజగోపాల్, మాజీ మంత్రి



టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని సోమవారం ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రోహిణి దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన ఆమెకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూ ప్రసాదాలు అందజేశారు. అలాగే మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్, మాజీ మంత్రి భట్టివిక్రమార్క, టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు కూడా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు.



● నృత్య నీరాజనం

తిరుమల శ్రీవారి నాదనీరాజనం వేదికపై సోమవారం కూచిపూడి నృత్యప్రదర్శన సమ్మోహనంగా సాగింది. తెనాలికి చెందిన బాలా త్రిపుర సుందరి కళాకారుల బృందం ఈ నాట్య ప్రదర్శన నిర్వహించారు. శ్రీకృష్ణుని లీలల ఇతివృత్తంగా కళాకారులు తమ నాట్యాభినయంతో భక్తులను ఓలలాడించారు. ఈ సందర్భంగా కళాకారులకు లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

– సాక్షి, తిరుమల

T I R U P A T I C I T Y

www.sakshi.com

సాక్షి తిరుపతి సిటీ

మంగళవారం 29-8-2017

వర్రీ..వెటర్నరీ!



- అన్నదాతకు చేయూతనివ్వని వర్సిటీ
- పరిశోధనల్లో కనిపించని పురోగతి
- తూతూ మంత్రంగా విస్తరణ కార్యక్రమాలు
- వెటర్నరీలో ప్రారంభమైన ఐసీఏఆర్ కమిటీ పర్యటన

పాడి పశువులు, చేపలు, పాల ఉత్పత్తులు తదితర రంగాలను ప్రోత్సహించడానికి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వెటర్నరీ యూనివర్సిటీని ఏర్పాటుచేశారు. వర్సిటీ ఏర్పాటై 12 ఏళ్లయినా అన్నదాతలకు ఆశించిన చేయూత లభించడం లేదు. పరిశోధనలు కూడా అంతంతే. సోమవారం నుంచి ఐసీఏఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్) కమిటీ వర్సిటీలో పర్యటించింది. పరిశోధనలు, విస్తరణా కార్యక్రమాలు, ప్రమాణాలు తగ్గిపోవడంతో అక్రిడిటేషన్ గుర్తింపు వస్తుందో లేదోనని అధికారులు ఆందోళనలో పడ్డారు.

యూనివర్సిటీక్యాంపస్: రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత ప్రాధాన్యత కలిగిన రంగం పశుపోషణ. ఈ రంగానికి తగిన ప్రోత్సాహం ఇవ్వడానికి ఏర్పాటైన వెటర్నరీ యూనివర్సిటీ బోధనకే పరిమితమవుతోంది. పరిశోధన, విస్తరణ రంగాల్లో వర్సిటీ ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించడం లేదు. పరిశోధనల్లో భాగంగా ఇటీవలే ఒక నూతన పందిజాతిని మాత్రమే ఉత్పత్తి చేశారు. దీనిని ఆవిష్కరించడానికి వచ్చిన ఐసీఏఆర్ ప్రతినిధి ఒకరు వెటర్నరీ అధికారులపై పరోక్షంగా చురకలంటించారంటే వర్సిటీ పనితీరును అంచనా వేయవచ్చు.ఐసీఏఆర్ నిబంధనల ప్రకారం అధ్యాపకులు బోధన, పరిశోధన, విస్తరణ రంగాలకు 60, 30, 10 శాతం ప్రాధాన్యత ఇవ్వాలి. అయితే

▶ మిగతా II లో

పరిశోధనల్లో కనిపించని పురోగతి

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో 11 పరిశోధనా ప్రాజెక్టులు ఉండేవి. అయితే ప్రస్తుతం కొత్త ప్రాజెక్టులు రాకపోగా ఉన్న ప్రాజెక్టులూ తగ్గిపోయాయి. పలమనేరు, పుంగనూరు జాతి ఆవుల పరిశోధనా కేంద్రాల్లో పురోగతి అంతంత మాత్రంగానే ఉంది. ఇక్కడి గొర్రెల పరిశోధనా కేంద్రానిది అదే పరిస్థితి. ఈ పరిశోధనా స్థానానికి ఇన్‌చార్జిగా ఉన్న ప్రొఫెసర్ గంగరాజు వర్సిటీ రిజిస్ట్రార్ కూడా కావడంతో రెండింటిని సమన్వయం చేసుకోలేకపోతున్నారు. గుంటూరులోని ఒంగోలు జాతి పరిశోధనా కేంద్రం కంటే బయటి రైతులు నాణ్యతమైన ఒంగోలు జాతి పశువులను ఉత్పత్తి చేస్తున్నారు. వెంకటరామన్న గూడెంలోని బర్రెల పరిశోధనా స్థానం, ముత్తుకూరు, భీమవరం, కాకినాడలలోని ఫిషరీ పరిశోధనా స్థానాల్లో కూడా పరిశోధనల్లో పురోగతి అంతంతమాత్రమే.

నాలుగు గంటల్లో శ్రీవారి దర్శనం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ తగ్గింది. సాయంత్ర 6 గంటల వరకు 53,899 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. 7 కంపార్ట్‌మెంట్లలోని సర్వదర్శనం భక్తులకు 4 గంటల సమయం, టైం స్లాట్‌లోని కాలిబాట భక్తులు, రూ.300 టికెట్ల భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా ఉన్నాయి. హుండీ కానుకలు రూ.2.81 కోట్లు వచ్చాయి. – సాక్షి, తిరుమల

మహిళా వర్సిటీలో
వర్క్‌షాపు ప్రారంభం



వర్క్‌షాపు సీడీలను ఆవిష్కరిస్తున్న వీసీ దుర్గాభవాని

యూనివర్సిటీక్యాంపస్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సోమవారం 'ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇన్ బయోసైన్సెస్ ఫర్ ఉమెన్ ' అనే అంశంపై వర్క్‌షాపు ప్రారంభమైంది. ఐదు రోజులపాటు జరిగే ఈ వర్క్‌షాపును

▶ మిగతా II లో

తిరుచానూరు
(శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం)



సోమవారం: ఉదయం 7 గంటలకు అష్టదళపాద పద్మారాధన సేవ. **టికెట్టు:** ఒకరికి రూ. 300. లడ్డు, వడ ఇస్తారు.

బుధవారం: ప్రతినెలా మొదటి బుధవారం ఉద యం 7గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.2 వేలు. వీరికి లడ్డు, వడతోపాటు ఉత్తరీయం, జాకెట్ పీస్ ఇస్తారు.

గురువారం: ఉదయం 7.30 గంటలకు తిరుప్పావడ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.600. వీరికి లడ్డు, వడ, దోశ, అప్పం, జిలేబి, మురుకు ప్రసాదంగా ఇస్తారు.

శుక్రవారం: ఉదయం 5.30 గంటలకు అమ్మవారి మూలమూర్తికి అభిషేకం జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.400. లడ్డు ఇస్తారు.

వస్త్రాలంకరణ సేవ

ప్రతి శుక్రవారమూ తెల్లవారుజాము ఉదయం 5.30 గంటలకు జరిగే అభిషేకంలోనే వస్త్రాలంకరణ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఇద్దరికి రూ.10వేలు. వీరికి లడ్డు, వడ, ఉత్తరీయం, జాకెట్‌ను బహుమతిగా ఇస్తారు.

లక్ష్మీపూజ

ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు లక్ష్మీపూజ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.116. జాకెట్ పీస్ ఇస్తారు.

సహస్రదీపాలంకరణ సేవ

ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ఆస్థాన మండపంలో జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.516

శనివారం : ఉదయం 7 గంటలకు సామవేద పుష్పాంజలి సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.300. ప్రసాదంగా లడ్డు, వడ ఇస్తారు.

కల్యాణోత్సవం

ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.500. వీరికి ఉత్తరీయం, జాకెట్ పీస్, లడ్డు, వడ బహుమానంగా ఇస్తారు.

కుంకుమార్చన సేవ

ప్రతిరోజూ (రద్దీ సమయంలో మినహాయిస్తే) ఈసేవ జరుగుతుంది. **టికెట్టు:**ఇద్దరికి రూ.200. వీరికి రెండు లడ్డూలు ఇస్తారు.

ఊంజల్ సేవ

శుక్రవారం మినహా రోజూ సాయంత్రం 5 గంటలకు ఊంజల్ సేవ జరుగుతుంది. రూ.116 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

సుప్రభాత సేవ

ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు, శుక్రవారం తెల్లవారుజాము 3.30 గంటలకు ఈ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

ఏకాంత సేవ

ప్రతి రోజూ రాత్రి 8.45 గంటలు, శుక్రవారం రాత్రి 9.15 గంటలకు ఏకాంత సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

సహస్రనామ, నిత్యార్చన సేవ

ప్రతి రోజూ ఉదయం 5.20 గంటలకు, శుక్రవారం 4 గంటలకు సహస్రనామ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25 ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు, శుక్రవారం 4.30 గంటలకు నిత్యార్చన సేవ జరుగుతుంది. రూ.25 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

వర్రీ..వెటర్నరీ!

▶ Iవ పేజీ తరువాయి

వెటర్నరీ అధ్యాపకులు బోధనకే పరిమితమవుతున్నారు.

ఎన్ఆర్ఐ కోటాకు మంగళం

విశ్వవిద్యాలయంలో గతంలో ఎన్ఆర్ఐ కోటా కింద 30 సీట్లు భర్తీ చేశారు. దీనివల్ల వర్సిటీకి గుర్తింపురావడంతో పాటు మెరిట్ ఉండి ర్యాంకు రాని అభ్యర్థులు ఎన్ఆర్ఐ కోటాలో బీవీఎస్సీ చేసే అవకాశం ఉండేది. అన్ని వర్సిటీలు ఎన్ఆర్ఐ కోటాలో అడ్మిషన్లు ఇస్తుండగా ఇక్కడ రద్దుచేశారు.

అధ్యాపకులు లేని కళాశాల

ప్రొద్దుటూరులోని వెటర్నరీ కళాశాలలో అధ్యాపకుల కొరత కారణంగా గతంలో వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో తిరుపతి నుంచి కొంతమంది అధ్యాపకులను అక్కడకు పంపి తిరిగి గుర్తింపు రాగానే తిరుపతికి పిలిపించారు. ప్రస్తుతం అక్కడ అధ్యాపకులు లేకపోవడంతో తాత్కాలిక సిబ్బందిని నియమించారు. భారత పరిశోధనా మండలి వర్సిటీకి ఇచ్చే అభివృద్ధి నిధులే కాకుండా ఇతర నిధులు కూడా మంజూరుచేస్తుంది. గత కొంతకాలంగా అదనపు నిధుల కోసం వర్సిటీ దృష్టి సారించడం లేదన్న విమర్శలున్నాయి. గత కొంతకాలంగా డీబీటీ, డీఎస్టీ, బార్, ఐసీఎంఆర్ సంస్థల నుంచి పరిశోధనా ప్రాజెక్టులు ఆశించిన స్థాయిలో రావడం లేదు.

అధ్వానంగా భవన నిర్మాణాలు

వర్సిటీలో చేపడుతున్న భవన నిర్మాణాలు అధ్వానంగా ఉన్నాయి. అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తిపడి నాశరకంగా నిర్మాణాలు చేపట్టడంతో అవి లీక్ అవుతున్నాయి. అంతర్జాతీయ వసతి గృహం నిర్మించి రెండేళ్లు పూర్తికాకపోయినా పలుమార్లు మరమ్మతులు చేపట్టారు. ఇన్‌చార్జిగా వచ్చిన ఓ అధికారి భవన నిర్మాణాల్లో చేతివాటం చూపించారనే ఆరోపణలున్నాయి. గుర్తింపు పొందిన పరిశోధన సహాయకులు (గైడ్స్) లేకపోవడంతో చాలా మంది పీహెచ్‌డీ డిగ్రీ కోసం కేరళ, ఐవీఆర్ఐ, చెన్నైలోని వెటర్నరీ పరిశోధనా సంస్థలకు వెళుతున్నారు.

పట్టుసాధించని కొత్త వీసీ

వెటర్నరీ యూనివర్సిటీకి దాదాపు నాలుగేళ్ల పాటు వీసీని నియమించలేదు. ఈ ఏడాది ఏప్రిల్17న వీసీగా నియమితులైన ప్రొఫెసర్ హరిబాబు వర్సిటీ కార్యకలాపాలపై పట్టుసాధించలేకపోయారనే విమర్శలున్నాయి. ఆయన మెతకవైఖరి, ఇతర అధికారుల ప్రభావం తప్ప ఆశించిన స్థాయిలో వీసీ ప్రభావం చూపలేకపోతున్నారని తెలుస్తోంది.

ప్రారంభమైన ఐసీఏఆర్ కమిటీ పర్యటన

భారత వ్యవసాయ పరిశోధనా మండలి కమిటీ నిన్నటి (సోమవారం) నుంచే వెటర్నరీ యూనివర్సిటీలో పర్యటన ప్రారంభించింది. కమిటీ యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలు, పరిశోధనా సంస్థలను పరిశీలించి నివేదిక అందిస్తుంది. దీని ఆధారంగా ఐసీఏఆర్ గుర్తింపు ఇస్తుంది. దీని ద్వారా వర్సిటీకి భారీగా నిధులు వస్తాయి. పరిశోధనా ప్రమాణాలు తగ్గడంతో అక్రిడిటేషన్ ఏ మాత్రం వస్తుందో వేచి చూడాలి.

శ్రీవారికి రూ.12 లక్షల విరాళం

సాక్షి, తిరుమల : తిరుమల శ్రీవారికి సోమవారం రూ.12 లక్షలు విరాళం అందింది. ఇందులో అన్నప్రసాదం ట్రస్టు కోసం రూ.11 లక్షలు, ప్రాణదానం కు రూ.1 లక్ష అందా యి. భక్తులు దాతల విభాగంలో డీడీలు అందజేశారు.

ఎస్వీయూలో నేడు

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూనివర్సిటీ గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ''రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మేథమేటిక్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్'' అనే అంశంపై జాతీయ సదస్సు సెనేట్‌హాల్‌లో జరగనుంది.

సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో...

భారత దేశంలో రైతుల ఆత్మహత్యలు– పర్యావసనాలు, పరిష్కార మార్గాలు అనే అంశంపై జాతీయ సదస్సు ఆర్ట్సబ్లాక్ ఆడిటోరియంలో నిర్వహిస్తారు.

కాణిపాకంలో సేవల వివరాలు



సమయం	సేవ
4 నుంచి 5 వరకు	సుప్రభాతము, బిందు తీర్థం
5 నుంచి 5.30 వరకు	నిజ రూపదర్శనం
5.30 నుంచి 6 వరకు	ప్రత్యేక అభిషేకం
6 నుంచి 7.30 వరకు	సర్వదర్శనం
7.30 నుంచి 8 వరకు	క్షీరాభిషేకం
8 నుంచి 9 వరకు	సర్వదర్శనం
9 నుంచి 10 వరకు	ప్రత్యేక అభిషేకం
10 నుంచి 11 వరకు	సర్వదర్శనం
11 నుంచి 12 వరకు	ప్రత్యేక అభిషేకం
12 నుంచి సా॥ 4.30 వరకు	సర్వదర్శనం
సా॥4.30 నుంచి 5 వరకు	నిజరూపదర్శనం
5 నుంచి 5.30 వరకు	ప్రమాణాలు
5.30 నుంచి 5.45 వరకు	ఆలయ శుభ్రత
5.45 నుంచి 6.15 వరకు	క్షీరాభిషేకం
6.15 నుంచి 6.45 వరకు	మహాహారతి
6.45 నుంచి రాత్రి 9.30 వరకు	సర్వదర్శనం
రాత్రి 9 నుంచి 9.30 వరకు	ఏకాంత సేవ

తిరుమల సేవల వివరాలు / బుధవారం

సేవ	సంప్రదించాల్సిన సమయం	సేవా సమయం	టికెట్టు ధర	భక్తుల సంఖ్య
తోమాల సేవ	03.00	03.30	రూ.220	1
అర్చన	03.30	04.00	రూ.220	1
కల్యాణోత్సవం	10.00	12.00	రూ.1000	2
ఆర్జిత బ్రహ్మోత్సవం	12.30	14.00	రూ.200	1
డోలోత్సవం(ఊంజల్‌సేవ)	11.00	13.30	రూ.200	1
వసంతోత్సవం	13.30	15.00	రూ.300	1
సహస్ర దీపాలంకరణసేవ	17.00	17.30	రూ.200	1
ఏకాంత సేవ	(భక్తులకు అనుమతి లేదు)			



మహిళా వర్సిటీలో వర్క్‌షాపు ప్రారంభం

▶ Iవ పేజీ తరువాయి

వీసీ దుర్గాభవాని ప్రారంభించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు సంబంధించిన టెక్నాలజీపార్కు అభివృద్ధికి ప్రభుత్వం, పరిశోధనా సంస్థలు నిధులు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ నిధుల వల్ల గ్రామీణ మహిళలు సాంకేతిక రంగంలో రాణించడానికి వీలవుతుందన్నారు. డీబీటీ సలహాదారు అరుణ్ డీబీటీ సంస్థ పరిశోధనల ప్రోత్సాహానికి అందిస్తున్న వివిధ పథకాలను వివరించారు. చెన్నైలోని బయోటెక్నాలజీ పార్కు సీఈఓ సుధా నాయర్ కీలకోపన్యాసం చేశారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ మమత, వర్క్‌షాపు కో–ఆర్డినేటర్ వి.కళారాణి పాల్గొన్నారు.

ఆకాశవాణిలో నేటి కార్యక్రమాలు (103.2, 107.5 MHz)

తెల్లవారుజామున
3.00–6.00: తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సుప్రభాతం, తోమాల, కొలువు సేవలు ప్రత్యక్షప్రసారం. తిరుపతి వైభవం
ఉదయం
6.00: ప్రబోధ గీతం
6.05 : ఆంగ్లంలో వార్తలు
6.10: భక్తిగీతాలు
6.30 : సుభాషితం
6.35 : చేనూ– సేద్యం
6.45 : ప్రాంతీయ వార్తలు
6.55 : సంస్కృత వార్తలు
7.00 : ప్రసార విశేషాలు
7.05 : వార్తలు
7.15: ప్రభాత రేఖలు
7.45: రాగం–భావం
8.15: ఆంగ్లంలో వార్తలు
8.30: జిల్లా సమాచార లేఖ
8.35:వేయి పడగలు –ధారావాహికం
9.00: వరదగుడి
9.30: జోష్– కొత్త సినిమా పాటలు
10.00: వివిధభారతి కార్యక్రమాలు
11.00: విందాం నేర్చుకుందాం
మధ్యాహ్నం
12.40 : నవలా స్రవంతి
1.10 : పసిడిపంటలు
1.20 : ప్రాంతీయ వార్తలు
1.30 : మన్‌చాహే గీత్
2.30: ఉత్తరాల తోటలో
3.00:వార్తలు
3.10 : సఖీ సహేళి
4.00 : శాస్త్రీయ సంగీతం
4.30 : వనితాలోకం
సాయంత్రం
5.00 : మీ మాట మీ పాట
5.30:యువవాణి
6.00 : ఆంగ్లంలో వార్తలు
6.05 : ప్రసార విశేషాలు
6.10 : సంస్కృత వార్తలు
6.15 : ప్రాంతీయ వార్తలు
6.25 : శ్రీవారి యోగాదర్శనం గురించి రాణి సదాశివమూర్తి విశేషాలు
6.45 : అన్నమయ్య పదమంజరి
7.05 : వార్తలు
7.15: కిసాన్‌వాణి
7.45 : వికాసభారతి
రాత్రి
8.00 : ప్రాంతీయ వార్తలు
8.10: హలో ఆకాశవాణి
8.45: మానసిక సమస్యలపై ప్రత్యేక ఫోన్‌ఇన్ ఆరోగ్య సలహాలు
9.00 : ఆంగ్లంలో వార్తలు
9.30: కర్ణాటక సంగీతం
10.00 : హరికథ
11.00 : ప్రసార సమాప్తి

తిరుపతి నుంచి బయల్దేరే రైళ్లు (ప్రతిరోజూ)

రైలునం.	రైలు పేరు(ప్యాసింజర్)	రాక	పోక
77269	తిరుపతి–కాట్పాడి	–	02.45
56041	తిరుపతి–పాండిచ్చేరి	–	04.25
66022	తిరుపతి–చెన్నై	–	05.10
57274	తిరుపతి–హుబ్లీ	–	06.05
77261	తిరుపతి–కాట్పాడి	–	07.00
57475	తిరుపతి–గుంతకల్	–	08.15
77267	తిరుపతి–కాట్పాడి	–	11.00
66033	చెన్నై–తిరుపతి–నెల్లూరు	–	11.25
57639	గుంతకల్–తిరుపతి–గుంటూరు	–	15.15
57411	గూడూరు–తిరుపతి–గూడూరు	13.00	13.45
77265	కాట్పాడి–తిరుపతి	13.05	13.40
56214	తిరుపతి–మైసూర్	–	21.10
57477	తిరుపతి–గుంతకల్	–	22.30
ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లు			
16204	గరుడాద్రి ఎక్స్‌ప్రెస్	–	07.20
16054	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	9.35	09.55
17480–82	తిరుపతి–పూరి–బిలాస్‌పూర్	–	10.35
17405	కృష్ణా ఎక్స్‌ప్రెస్	–	05.25
17210	శేషాద్రి ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు వైపు)	5.25	05.30
22615	కోయంబత్తూరు–యశ్వంత్‌పూర్–తిరుపతి	14.50	
16381	ముంబాయి–కన్యాకుమారి	14.55	15.05
17430	రాయలసీమ ఎక్స్‌ప్రెస్	–	16.25
12763	పద్మావతి ఎక్స్‌ప్రెస్	–	17.00
12733	నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్	–	18.25
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ వైపు)	18.30	18.35
17401	నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	–	19.40
17209	శేషాద్రి ఎక్స్‌ప్రెస్ (కాకినాడ వైపు)	17.55	18.00
17415	హరిప్రియ ఎక్స్‌ప్రెస్	–	21.00
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	–	20.30
12626	కేరళ ఎక్స్‌ప్రెస్	20.48	20.50
12863	హౌరా–యశ్వంత్‌పూర్	23.45	23.50

విచారణ కౌంటర్ ఫోన్ నెంబర్లు 0877-2251131, 2253380

ఘనంగా గిడుగు జయంతి



సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి అశోక్‌నగర్‌లోని సురేంద్రారెడ్డి రాయలసీమ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు, మాతృభాషోత్సవాలను నిర్వహించారు. విద్యార్థినులు తెలుగు తల్లి వేషధారణలో, చిన్నారులు సంప్రదాయ దుస్తులైన పంచకట్టు, చీర ధరించి వేడుకలు జరుపుకున్నారు. ఆ పాఠశాల చైర్మన్ వి.సురేంద్రరెడ్డి మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమం ద్వారా తెలుగు భాషకు వెలుగులు తెచ్చిన గిడుగు రామ్మూర్తి పంతులను స్మరించుకోవడం తెలుగువారి కర్తవ్యమని తెలిపారు. దేశ భాషలందు తెలుగు లెస్స అన్న సూక్తికి విద్యార్థులంతా కట్టుబడి, మాతృభాష విలువలను పెంపొందించుకోవాలని తెలిపారు. నన్నయ్య కాలం నుంచి నేటి వరకున్న తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వి.దీపక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.రంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధే గెలిపించింది

తిరుపతి తుడా: నంద్యాల ఉప ఎన్నికల్లో అభివృద్ధే గెలిపించిందని ఎమ్మెల్యే సుగుణమ్మ పేర్కొన్నారు. తిరుపతి ఎన్‌టీఆర్ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి సోమవారం పూలమాల వేసి ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తుడా చైర్మన్ నరసింహయాదవ్ మాట్లాడుతూ అధికారం అడ్డుపెట్టుకుని, 200 కోట్లు ఖర్చుచేసి గెలిచామని చెప్పడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌వర్మ, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుధారాణి, నాయకులు బి.ఎల్. సంజయ్, ఆర్‌సీ మునికృష్ణ, సూరాసుధాకర్‌రెడ్డి, మందలపు మోహన్‌రావు, దంపూరి భాస్కర్‌రావు, గుణశేఖర్‌నాయుడు, పుష్పవతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్వీయూలో సుమన్ జన్మదిన వేడుకలు

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీ యూనివర్సిటీలో సోమవారం సినీ నటులు సుమన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సుమన్ యువసేన రాయలసీమ అధ్యక్షుడు పి.నారాయణ అధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఎన్‌ఎంయూలోకి ఈయూ నాయకులు..

తిరుపతి అర్బన్: ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్‌ఎంయూ)లోకి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు భారీగా చేరారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి మురళీధర్, తిరుపతి రీజియన్ అధ్యక్షుడు విజయకుమార్, రీజినల్ కార్యదర్శి జ్యోతియాదవ్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది నాయకులు, కార్మికులు ఎన్‌ఎంయూలో చేరి సభ్యత్వం తీసుకున్నారు.

ఎన్‌ఎంయూ రీజియన్ కార్యవర్గం పరిచయం..

కొత్తగా ఎన్నికైన ఎన్‌ఎంయూ రీజియన్ కార్యవర్గాన్ని ఆర్టీసీ ఆర్‌ఎం నాగశివుడు, ఇతర అధికారులకు రాష్ట్ర నాయకత్వం పరిచయం చేసింది. రీజినల్ చైర్మన్‌గా జీవీ ముని, రీజినల్ కార్యదర్శిగా ఎల్ఎల్‌వీ రమణరావు, అధ్యక్షుడిగా కె.అర్జున్, ప్రచార కార్యదర్శులుగా బీఎస్ మణ్యం, జి.శేఖర్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అల్లయ్య, ముఖ్య ఉపాధ్యక్షులుగా ఎస్‌జే పెరుమాల్, సత్యనారాయణ, కోశాధికారిగా వైసీ బాబు, సహాయ కార్యదర్శిగా నరసింహులు, గణేష్‌తోపాటు 30 మంది కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో సీటీఎం చంద్రశేఖర్, సీఎంఈ నరసింహులు, పీవో పీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో ఇద్దరికి పీహెచ్‌డీ



వీరలక్ష్మి



రిజ్వానా పర్వేజ్

తిరుపతి అర్బన్ : శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఇద్దరికి పీహెచ్‌డీ ప్రదానం చేసినట్టు రిజిస్ట్రార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిలో ఎస్.రిజ్వానాపర్వేజ్‌కు అప్‌లైడ్ మైక్రోబయాలజీ విభాగంలో, తాడేపల్లి వీరలక్ష్మికి తెలుగు విభాగంలో పీహెచ్‌డీలు ప్రదానం చేసినట్టు పేర్కొన్నారు.

ఇళ్ల మధ్యలో మద్యంషాపును తొలగించాలి



తిరుపతి సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న శెట్టిపల్లి పంచాయతీ నాయకులు

తిరుపతి మంగళం: మంగళం బీటీఆర్ కాలనీలోని ఇళ్ల మధ్యలో ఉన్న మద్యంషాపును వెంటనే తొలగించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీనారాయణ, సుధాయాదవ్, సీపీఐ నాయకులు లక్ష్మయ్య, టీడీపీ నాయకులు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. మూడు నెలలుగా మద్యంషాపును తొలగించాలని ఆందోళనలు, ధర్నాలు చేస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు. తిరుపతి డివిజన్ పరిధిలోని పలు సమస్యలపై 56వినతులు సబ్‌కలెక్టర్‌కు అందించారు. సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ వచ్చిన భూ సమస్యలపై తానే స్వయంగా అక్కడికి వచ్చి పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇతరత్రా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా రెవెన్యూ తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ఒకే సమస్యపై బాధితులు ఎవ్వరైనా పదే పదే ప్రజావాణికి వినతులు తీసుకొస్తే సంబంధిత తహసీల్దార్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవో అబ్దుల్ మునాఫ్, డీటిలు పాల్గొన్నారు.

మహాభారత ఉత్సవాలకు ప్రత్యేక అధికారిని నియమించాలి



విలేకరులతో మాట్లాడుతున్న జి.గుర్రప్ప తదితరులు

తిరుపతి కల్చరల్: పచ్చికాపల్లంలో సెప్టెంబర్ 1 నుంచి 11 వరకు జరగనున్న మహాభారత ఉత్సవాల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారిని నియమించి ఉత్సవాల విజయవంతంగానికి కృషి చేయాలని మహాభారత పోరాట సంఘీభావ కమిటీ అధ్యక్షుడు, రిటైర్డ్ జడ్జి పి.గుర్రప్ప డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పచ్చికాపల్లం మహాభారత ఉత్సవాల్లో దళిత వివక్ష పట్ల జిల్లా యంత్రాంగం స్పందించి పరిష్కారానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సలహాదారుడు పి.అంజయ్య మాట్లాడుతూ పచ్చికాపల్లం మహాభారత ఉత్సవాల్లో కుల వివక్ష నిర్మూలనకు యంత్రాంగం చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు. ఉత్సవాల్లో దళితులకు ఎట్టికేలకు ప్రవేశం కల్పిస్తూ ధర్మకర్తల మండలి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో వారితో పాటు మహాభారత పోరాట సంఘీభావ కమిటీ సభ్యులు, బాలసుబ్రమణ్యం, నాగరాజు పాల్గొన్నారు.

భాషా పరిరక్షణకు కృషి చేయాలి

తిరుపతి ఎడ్యుకేషన్: తెలుగు భాష పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ(ఎస్ఎల్‌టీఏ) జిల్లా అధ్యక్షుడు దొడ్డా ఉమామహేశ్వర్ ఒక ప్రకటనలో సూచించారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలిపారు. ప్రాచీన భాషా హోదా కలిగిన తెలుగు భాష పీఠాన్ని మైసూరు నుంచి వెంటనే తెలుగు రాష్ట్రాలకు తరలించాలని, నవ్యాంధ్ర ప్రదేశ్‌లో తెలుగు అకాడమీ, తెలుగు విశ్వవిద్యాలయం, సంగీత, నాటక అకాడమీలను ఏర్పాటుచేయాలని కోరారు.

వినాయక ఉత్సవాలు విజయవంతం



మాట్లాడుతున్న కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్

తిరుపతి కల్చరల్: తిరునగరిలో వినాయక ఉత్సవాలు విజయవంతం కావడంపై తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు సోమవారం కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ఆరంభమైన విగ్రహాల నిమజ్జన కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిందన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 712 వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలి వచ్చాయన్నారు. అధికార యంత్రాంగం అందించిన సహకారంతో నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. వినాయక సాగర్‌లో గుర్రపుడెక్కలను తొలగించి శుభ్రం చేసేందుకు మున్సిపల్ కార్మికులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. వినాయక చవితి, నిమజ్జనోత్సవాలు విజయవంతంగా ముగిసేందుకు సహకరించిన టీటీడీ, నగరపాలక సంస్థ, తుడా, ఎస్పీడీసీఎల్, ఫైర్, ఎక్సైజ్ వంటి ప్రభుత్వ శాఖాధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఇదే తరహాలో శ్రీవారి, అమ్మవారి బ్రహ్మోత్సవాలను మద్య రహితంగా జరిపించి తిరుపతి పవిత్రతను కాపడాలని ఎక్సైజ్ అధికారులకు విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో చందన శ్యామ్, కరాటే శ్రీనివాసులు, గుండాల గోపీనాథ్‌రెడ్డి, వెంకటేష్, ఆముదాల తులసీరామ దేవకిరణ్, చెన్నకేశవ పాల్గొన్నారు.

పలు కేసుల్లో నిందితులకు రిమాండ్

తిరుపతి లీగల్: తిరుమలలో మూడు వేర్వేరు కేసుల్లో వైకుంఠం రెండో క్యూ కాంప్లెక్స్ వద్ద ఉన్న భక్తుల బంగారు నగలను అపహరించుకెళ్లిన కేసుల్లో ముగ్గురికి వచ్చే నెల 11 వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్ జడ్జి సన్యాసినాయుడు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. చెన్నైకి చెందిన ఎస్.సత్యనారాయణ, తిరుమల న్యూ డి టైప్ క్వార్టర్స్‌కు చెందిన వేలూరు గిరికుమార్, తిరుపతి రూరల్ దామినేడు ఇందిరమ్మ ఇళ్లకు చెందిన కుప్పం చైతన్య గత ఏడాది మార్చి, మే నెలల్లో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో దర్శనానికి వెళుతున్న భక్తుల వద్ద ఉన్న బంగారు నగలను అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు తిరుమల సీసీఎస్ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

మరో కేసులో....:

తిరుమలలో పార్కింగ్ స్థలంలో నిలిపిన వాహనాల్లో సెల్‌ఫోన్లు, బంగారు నగలను అపహరించుకెళ్లిన కేసులో బెంగళూరు బనశంకరికి చెందిన ఎం.పవన్‌కుమార్, కర్ణాటక గుల్బార్గాకు చెందిన ఎ.రవి, తమిళనాడుకు చెందిన బి.నాగబాబుకు రిమాం డ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. తిరుమల సీసీఎస్ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

అక్రమ మద్యం విక్రేతలకు రిమాండ్

తిరుపతిలో ఆదివారం వినాయక నిమజ్జనం సమయంలో మద్యం అమ్మకాలను జిల్లా కలెక్టర్ నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ ఉత్తర్వులను అతిక్రమించి తిరుపతి గొల్లవానిగుంట క్రాస్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయించిన కేసులో తిరుపతి ఆటోనగర్ కృష్ణారెడ్డికాలనీకి చెందిన ఎం.కృష్ణ, ఆర్.వెంకటేశ్‌కు సెప్టెంబర్ 4 వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి ఐదవ అదనపు జూనియర్ జడ్జి పి.విజయ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి అర్బన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

సత్కారం



తిరుపతి టీఎంఆర్ కల్యాణమండపంలో సోమవారం నిర్వహించిన నవరత్నాల సభలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర రెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు

- తిరుపతి మంగళం

'మార్పు నాతోనే' షార్ట్ ఫిల్మ్ ప్రారంభం



లఘుచిత్రాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

తిరుపతి కల్చరల్: ఎస్.ఎస్.క్రియేషన్స్‌ప పతాకంపై కొండబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'మార్పు నాతోనే' షార్ట్ ఫిల్మ్ తిరుపతి మధురానగర్‌లో సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఎ.మోహన్, ఆకుల సతీష్, ప్రముఖ పారిశ్రామిక వేత్త చెంజి సిద్ధముని హాజరయ్యారు. ఈ చిత్రంలో కథానాయకుడిగా సీనియర్ జర్నలిస్టు మించల నాగరాజు, కథానాయికగా కామాక్షి, మురళీకృష్ణ, మాస్టర్ రోహిత్ తదితరులు నటిస్తున్నారు. క్రిస్టోఫర్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు.సామాజిక సందేశంతో నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకుల మన్ననలు పొందాలని ప్రముఖులు ఆకాంక్షించారు.

విద్యార్థుల రక్తదానం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ ఉమాశంకర్

యూనివర్సిటీక్యాంపస్: రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠంలో సోమ వా రం రక్తదాన శిబి రం నిర్వహించా రు. రిజిస్ట్రార్ ఉమాశంకర్ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృత విద్యార్థులు రక్తదానం చేయడం ఇతర విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా 130 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ వీసీ ఎంఎల్ఎన్ మూర్తి, పాలకమండలి సభ్యులు చక్రవర్తి రాఘవన్ పాల్గొన్నారు.

వెటర్నరీ ఆఫీసర్ డెప్యుటేషన్ పొడిగింపు

తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ వెటర్నరీ ఆఫీసర్‌గా బదిలీపై వచ్చిన డాక్టర్ సుబ్బారావు డెప్యుటేషన్ కాలాన్ని పొడిగిస్తూ పశుసంవర్థక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. డెప్యుటేషన్ కాలాన్ని డిసెంబర్ 11 వరకు పొడిగిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈయన పశుసంవర్ధకశాఖ నెల్లూరు జిల్లాలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేశారు. 2014 డిసెంబర్‌లో డెప్యుటేషన్‌పై కార్పొరేషన్ వెటర్నరీ ఆఫీసర్‌గా వచ్చారు.

ఎంపీడీఓ అత్యుత్సాహం

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో కీలకమైన తిరుపతి రూరల్ మండల అభివృద్ధి అధికారి అత్యుత్సాహం ప్రదర్శించారు. అధికార పార్టీ నేతల చెప్పు చేతల్లో కీలుబొమ్మగా మారారనే ఆరోపణలకు ఊతమిస్తూ.. అనైతిక చర్యలకు పాల్పడ్డారు. ఈవోపీఆర్డీగా వ్యవహరిస్తూ ఇన్‌చార్జి ఎంపీడీఓ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన వ్యవహార శైలి ఆది నుంచి వివాదాస్పదమే.

ఏం జరిగిందంటే..

నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు సోమవారం వెల్లడయ్యాయి. భూమా బ్రహ్మానందరెడ్డి అక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో రూరల్ జెడ్పీటీసీ కుప్పకాల్వ సుభాషిణి, కొందరు మహిళలతో కలిసి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సంబరాలు చేశారు. స్వీట్లు పంచారు. వీటిని ఫొటోలు తీశారు.

అధికార దుర్వినియోగం..

జెడ్పీటీసీ మెప్పు కోసం ఎంపీడీఓ అత్యుత్సాహం ప్రదర్శించారు. సంబరాల ఫొటోలను తన అధికారిక ఎంపీడీఓ మెయిల్ ద్వారా విలేకరులకు మెయిల్స్ చేశారు. ఎంపీడీఓ మెయిల్ నుంచి వస్తే ఏదో అధికారిక సమాచారం అనుకొని, ఓపెన్ చేసిన విలేకరులు అవాక్కయ్యారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద పార్టీ సంబరాల ఫొటోలను చూసి ఆశ్చర్యపోయారు. అధికారిక మెయిల్స్‌ను దుర్వినియోగం చేస్తూ ఎంపీడీఓ చేస్తున్న చర్యలపై వివిధ రాజకీయ పక్షాలు మండిపడుతున్నాయి. ఇన్‌చార్జి ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపైన వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఇన్‌చార్జి ఎంపీడీఓ రూపేంద్రనాథ్ రెడ్డి స్పందించ లేదు.


mpdo tirupati rural
to sahadeva, me, narasimh...
3:16 p.m. View details

---------- Forwarded message ----------
From: Prabhakar Reddy
<tpr.teja@gmail.com>
Date: 28 August 2017 at 15:13
Subject: Photos
To: mpdo tirupati rural
<mpdotptr@gmail.com>

IMG-2017...A0050.jpg

సంబరాల ఫొటోలను ప్రచురించాలని అధికారిక మెయిల్ నుంచి విలేకరులకు పంపిన సమాచారం

చైనా ఉత్పత్తులను బహిష్కరించండి



ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

తిరుపతి ఎడ్యుకేషన్: ముత్యాలరెడ్డిపల్లి న్యూ మారుతీనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సోమవారం చైనా ఉత్పత్తుల బహిష్కరణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన విజ్ఞానాన్ని విదేశీయులకు అమ్ముకోవడం దారుణమన్నారు. విదేశీ వస్తువులు, ముఖ్యంగా చైనా ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ బహిష్కరించాలని పిలుపునిచ్చారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.పాఠశాల ఏజీఎం సురేష్, డీన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టీటీడీలో దళిత హక్కుల పోరాట యోధుడు



మునికృష్ణయ్య సంతాపసభకు హాజరైన టీటీడీ ఉద్యోగులు

తిరుపతి అర్బన్: టీటీడీలోని దళిత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పోరాట యోధుడుగా రిటైర్డ్ ఏఈఓ మునికృష్ణయ్య పేరుగడించారని టీటీడీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి భాస్కర్ కొనియాడారు. వై.మునికృష్ణయ్య మృతి పట్ల అసోసియేషన్ నాయకులు సోమవారం టీటీడీ పరిపాలనా భవనంలోని యూనియన్ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. దీనికి స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ కార్యదర్శి గోల్కొండ వెంకటేశం హాజరై మాట్లాడారు. మునికృష్ణయ్య స్ఫూర్తితో మరికొందరు పోరాట యోధులు కావాలని కోరారు. ఎంప్లాయిస్ బ్యాంకు ఉపాధ్యక్షుడు నాగార్జున, కోశాధికారి కల్పన, డైరెక్టర్‌లు చోడం మధు, వెంకటరమణారెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కట్టమంచి ఇందిర, లైజన్ ఆఫీసర్ చెంగల్‌రాయలు, కోశాధికారి శ్యామ్, డిప్యూటీఈఓ దేవేంద్రబాబు పాల్గొన్నారు.

ప్రారంభం



పేరూరు వద్ద శ్రీవారి ఫర్నీచర్ షోరూంను ప్రారంభిస్తున్న సేల్స్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్లు శ్రీనివాసులు నాయుడు, వరలక్ష్మీదేవి

- తిరుపతి కల్చరల్



నీలిమేఘశ్యామ

గోవిందా!

నీలిమేఘశ్యాముడు కొలువైన తిరుమల ఆలయంపై ఆకాశం నీలవర్ణంలో శోభాయమానంగా దర్శనమిచ్చింది. సోమవారం సంధ్యా సమయంలో విద్యుద్దీప కాంతులు, నీలవర్ణంలో ఆకాశం నీడలో దేవదేవుని ఆలయం ఇలా భక్తులను మైమరపించింది.

-సాక్షి, తిరుమల

సాక్షి
చిత్తూరు
మంగళవారం | ఆగస్టు | 29 | 2017

తేనెలొలికే తెలుగు.. ఆదరణ ఏది నీకు?

- ప్రాచీన హోదా దక్కినా ఫలితం లేదు
- ఆంగ్ల మాధ్యమం వైపే సర్కార్ చూపు
- తెలుగులో చదివిన వారికి ఉపాధి కరువు
- నేడు తెలుగు భాష దినోత్సవం



అ..ఆ.. అమ్మ, నాన్న లాంటి తేనెలొలికే పలుకులు నేటి పాలకులకు నచ్చలేదేమో.. పరాయి భాషపై మోజు పెంచుకున్నారు. ప్రాథమిక స్థాయి నుంచే తెలుగును నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. అంగన్‌వాడీల నుంచే ఆంగ్ల విద్య బోధించాలంటూ ఉత్తర్వులు జారీచేశారు. తెలుగు పరిరక్షణకు ఎన్ని చట్టాలున్నా ఫలితం లేకపోతోంది. భాషాపండితులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది.

చిత్తూరు, సాక్షి : రానురాను తెలుగు భాషకు ఆదరణ తగ్గిపోతోంది. ఆంగ్లభాషను నెత్తికెత్తుకోవడంతో అమ్మభాష కనుమరుగవుతోంది. 52 ఏళ్ల క్రితం అధికార భాషా చట్టం ఆమోదం పొందినా ప్రయోజనం లేకుండా పోతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఉత్తర్వు, నియంత్రణాదేశాల్లో తెలుగు భాషనే వాడాలని ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదు. అధికార భాషా సంఘాలున్నా వీటివైపు కన్నెత్తి చూడడంలేదు. పరాయి భాష మోజులో పడి తెలుగును గాలికొది లేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మన కళ్లు పొడుచుకుంటున్నాం!

అమ్మ భాషే నేర్చుకుంటే ఇతర భాషలు ఒంటబట్టవని శాస్త్రీయ అధ్యయనాల సారాంశం. కళ్లు లాంటి మాతృ భాషను కుళ్లబొడుచుకొని పరాయి భాష కళ్లజోళ్లు తగిలించుకుని చంకలెగరేసుకోవడం విడ్డూరంగా ఉందని పలువురు భాషా పండితులు అభిప్రాయపడుతున్నారు.

మూడేళ్లలో తెలుగులో ఫెయిలైన విద్యార్థులు

సంవత్సరం	పరీక్షకు మాజరైన విద్యార్థుల సంఖ్య	ఫెయిలైన వారు
2014	51,116,	1,404
2015	54,906	2,787
2016	52,216	1,253
2017	51,466	811

ప్రభుత్వ చర్యల వల్లే



ప్రభుత్వ చర్యల వల్ల తెలుగు భాష వాడకం తగ్గిపోయింది. అన్ని పురపాలక పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టింది. బలవంతంగా పరాయి భాష విద్యార్థులపై రుద్దుతోంది. మాతృభాషను పరిరక్షించాల్సిన వారే నిర్వీర్యం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు కచ్చితంగా మాతృభాషలో పాఠాలు బోధించాలి. అమ్మ భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. ఉద్యమ స్ఫూర్తితో ముందుకు రావాలి. లేకుంటే తిప్పలు తప్పవు.

– సాకం నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు

తెలుగు అకాడమీ ఎక్కడుందో..



రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలుగు అకాడమీ ఎక్కడుందో ఎవరికీ తెలియదు. వెంటనే దీన్ని పునరుద్ధరించాలి. తెలుగు వాడకం పెంచాలి. కేంద్ర ప్రభుత్వంతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు తప్పితే.. రాష్ట్ర స్థాయిలో వచ్చే ఉత్తర్వులు తప్పకుండా తెలుగులోనే ఉండాలి. కార్పొరేట్ పాఠశాలల మేలు కోసమే పాలకులు తెలుగును చంపేస్తున్నారు. దీన్ని బతికించుకోవాల్సిన అవసరం ఉంది.

- రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి,
కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత, వైఎస్సార్ కడప

దేశభాషలందు తెలుగు లెస్స

తెలుగును రక్షించాలి



ప్రభుత్వం తెలుగు భాషను రక్షించడానికి చర్యలు తీసుకోవాలి. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో లాగా ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి. డిగ్రీ స్థాయి వరకు తెలుగును అన్ని తరగతులకు తప్పనిసరిగా చదివేలా చర్యలు తీసుకోవాలి. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పినట్టు తెలుగును పాలనాభాషగా అమలు చేయాలి.

–ఎన్.భీమన్న,
తెలుగు అధ్యాపకులు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల

రిజర్వేషన్ అమలు చేయాలి



తెలుగు మీడియంలో చదివిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి. కొన్ని ముఖ్యమైన పుస్తకాలను తెలుగు భాషలో అందుబాటులోకి తీసుకురావాలి. మాతృభాషలో చదివినప్పుడే పరిపూర్ణ జ్ఞానం లభిస్తుంది.

– పి.లోకనాథం,
తెలుగు అధ్యాపకులు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల

యూనివర్సిటీక్యాంపస్ : దేశభాషలందు తెలుగులెస్స అని శ్రీకృష్ణదేవ రాయలు తెలుగుభాషను అభివర్ణించారు. అటువంటి భాష ఆదరణ కోల్పోతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మరుగున పడిపోతోంది.


ఆరంభ శూరత్వం

తిరుపతిలో 2012 డిసెంబర్ 27 నుంచి 29 వరకు నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. తెలుగు భాష అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించారు. శనివారం కార్యాలయాలకు ఉద్యోగులు సంప్రదాయ దుస్తులతో రావాలని, పాలనా భాషగా తెలుగును నమోదు చేయాలని, కోర్టు తీర్పులు కూడా తెలుగులోనే వెలువరించాలని వివిధ తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలు కొంతకాలం మాత్రమే అమలయ్యాయి. అనంతరం గాలికి వదలి వేశారు.

ఆంగ్లంపైనే మక్కువ

ప్రస్తుతం అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆంగ్లంపైనే మక్కువ చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలల్లో ఆంగ్లభాషను ప్రవేశపెట్టింది. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు బలవంతంగా ఇంగ్లిష్ నేర్పించే ప్రయత్నం చేస్తున్నారు.

వాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో తెలుగు వాడాలి



ప్రస్తుతం ప్రపంచమంతా కమ్యూనికేషన్ రంగంలో ముందంజలో ఉంది. అందరూ వాడే వాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో ఆంగ్లం బదులు తెలుగు తప్పనిసరిగా వాడాలి. తెలుగుపై అభిమానం పెంచుకోవాలి.

-డాక్టర్ కె.లక్ష్మీరాఘవ, విశ్రాంత రీడర్

పరభాష వ్యామోహం తగ్గాలి



ప్రపంచం ధనం చుట్టూనే కాదు.. ఇంగ్లిష్ చుట్టూ కూడా తిరుగుతోంది. కన్నతల్లి వంటి మాతృభాషను చిన్నచూపు చూడడం తగదు. చిన్నారుల్లో మాతృభాష పట్ల మమకారం పెంచడానికి ప్రభుత్వాలు, పాలకులు అన్ని విధాలా కృషి చేయాలి.

–లింగాల యుగంధరాచారి,
మరసం కోశాధికారి, మదనపల్లె

మాతృభాషలో శిక్షణ ఇవ్వాలి

బాల్యం నుంచి మాతృభాషలోని పద్యాలు, శ్లోకాలపై శిక్షణ ఇవ్వాలి. మాతృభాషను స్పష్టంగా ఉచ్ఛరించాలి. మాతృభాష క్షుణ్ణంగా నేర్చిన వారు ఏ భాషలోనైనా నిష్ణాతులే.

-తోకల సిద్ధయ్య, విశ్రాంత తెలుగు పండితులు


కమ్మనైనది అమ్మ భాష

చిత్తూరు ఎడ్యుకేషన్ : ఐక్యరాజ్య సమితి సాంస్కృతిక విభాగం (యునెస్కో) ప్రకారం ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగు 13వ స్థానంలో ఉంది. దేశంలో హిందీ తర్వాత రెండో అతిపెద్ద భాష తెలుగు. ఇటీవల తెలుగుకు ప్రాచీన భాష హోదా దక్కినా ఫలితం లేకుండా పోతోంది.

భాషా వికాసానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ప్రతి జీవన రంగంలోనూ తెలుగు వాడకం పెరగాలి
- ప్రభుత్వమే కాకుండా ప్రతి తెలుగువారు భాషా వికాసానికి సహకరించాలి
- ఆంగ్ల భాష మాదిరిగా కంప్యూటర్ రంగంలో తెలుగులోనూ సాఫ్ట్‌వేర్ రూపొందించాలి
- రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ సచివాలయం వరకు తెలుగు అమలు జరగాలి
- ప్రాథమిక విద్యను తప్పనిసరిగా మాతృభాషలోనే బోధించే విధంగా ఉత్తర్వులు విడుదల చేయాలి
- ఉద్యోగాల కోసం పెట్టే పోటీ పరీక్షల్లో మాతృభాషకు తగు స్థానాన్ని కల్పించాలి
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తరప్రత్యురాలు తెలుగులో జారీ అయ్యే విధంగా ప్రోత్సహించాలి
- కార్యాలయాల ఎదుట బోర్డులను తెలుగులోనే పెట్టాలి.

అమ్మ భాషను ఆదరించాలి



అమ్మభాషను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. పరాయి భాష మోజులో పడి మాతృభాషను చంపుకోవడం శోచనీయం.

**ప్రభాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్,
కవి, చిత్తూరు**


మృతభాషగా మార్చొద్దు



మాతృభాషను మృతభాషగా మార్చొద్దు. తెలుగు మాటలను అందరూ బతికించుకోవాలి. ఇది ప్రతి ఇంటి నుంచి మొదలుకావాల్సిన వసరముంది.

**- గంటామోహన్,
ఉపాధ్యాయుడు**

Ganapathi Bappa Moriya


హాసిని, భవ్యశ్రీ, పుత్తూరు


జీవన్ సాగర్ , తోటపాళెం, చిత్తూరు


కేపీ.జ్యోతి, తిరుపతి


రిషిత, మేలుమాయి, పలమనేరు


ఎ.మునిశ్రీరామ్, తిరుపతి


సంతోషి పరిణిత, తిరుపతి

మా మతం పర్యావరణ హితం

'సాక్షి' పిలుపు మేరకు వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా ప్రజలు మట్టి విగ్రహాలే ఎక్కువగా ప్రతిష్ఠించారు. మా మతం పర్యావరణ హితం అని చాటిచెప్పారు. మట్టి వినాయకుడితో కలిసి సెల్ఫీలు దిగి, వాటిని 'సాక్షి'కి పంపారు. వీరిలో లక్కీడిప్ ద్వారా ముగ్గరిని ఎంపిక చేసి త్వరలో నగదు బహుమతులు అందించనున్నారు.


ప్రతిమ, విద్యానగర్, తిరుపతి


వైశాలి, శ్యామ్‌ఈశ్వర్, నగరి


బి.నవదీప్, పలమనేరు


కే.ఇందుమతి, కార్వేటినగరం


అపర్ణ, చిత్తూరు జిల్లా


గంగాధరాచారి, విజయపురం


శైలు, పుత్తూరు


కె.బాలాజీ, పెనుమూరు


బి.చారుమతి, పుత్తూరు


కే.నాగభూషణ్, సోమల


టి.సోని, తుమ్మలగుంట


సులోచనారావ్ ఫ్యామిలీ, తిరుపతి


డి.నందిని, బెంగళూరుచచ్చుగుట్ట


బాలాజీ, తిరుపతి


ఎస్.ఉజ్వల రెడ్డి, చిత్తూరు


వేమూరు సాయిమోనిష్‌రెడ్డి, తిరుపతి


పూజలు చేస్తున్న గిరిసాయికృష్ణ, చిత్తూరు


కె.నవంత్‌రాజు, చిత్తూరు


ఎస్.తేజశ్విన్, మనశ్విన్, వరదయ్యపాళెం


నితీష్‌కుమార్, చిత్తూరు


సరిత, తిరుపతి


సాయిహనీషా, తిరుపతి



మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347806 నంబరుకు వాట్సప్ ద్వారా పంపండి. సాక్షి.. కేఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి. ..ఎంపిక చేసిన చిత్రాన్ని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాలనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..